RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam







# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 40 | ఆదిలాబాద్ | గురువారం,జూన్ 12, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## వంగర పోలీసులకు సీఎం అభినందనలు

హైదరాబాద్ :నేరాలను నియంత్రించడానికి కఠినంగా వ్యవహరించడమే కాదు..నేరాలు జరగడానికి మూల కారణాలను అన్వేషించి, అర్థం చేసుకుని, పరిష్కార మార్గాలను అమలు చేయడం నిజమైన పోలీసింగ్ కు అర్థమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. గ్రామాల్లో యువత తప్పుదోవ పట్టకుండా, గంజాయి వంటి దురలవాట్ల జోలికి పోకుండా,సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తూ..విద్య ప్రాధాన్యతను వివరిస్తూ..సాంఘిక దురాచారాల పై చైతన్యం కల్పిస్తూ..వంగర పోలీసులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పోలీసుకు వీళ్లు ఆదర్శం, ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న వంగర పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలని సీఎం పేర్కొన్నారు

# మహోద్యమంలా వనమహోత్సవం!

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణతో పాటు వన మహోత్సవం 2025 పోస్టరు ఆవిష్కరించిన మంత్రి

హైదరాబాద్ః

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం-2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షిణాధికారిణి డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు



చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు.

ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,

కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.

# ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

- కేటాయించిన లక్ష్యానికన్న తక్కువగా సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం
- అన్ని మండలాల్లో రైతుల అవసరాల తగ్గట్టుగా ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలి
- జిల్లా వారిగా కేటాయించిన ఎరువులను, ఆ జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు జాగ్రత్త వహించాలి
- కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశం.

హైదరాబాద్ : కంపెనీలు తమకు ఇచ్చిన లక్ష్యానికన్న తక్కువగా సరఫరా చేసిన ఎరువులను మరియు జూన్ నెలకు కావల్సిన ఎరువులను కలిపి జులై లోగా సరఫరా చేయాలని ఎరువుల కంపెనీల ప్రతినిధులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు ఆదేశించారు. ఈ రోజు సచివాలయంలో మార్క్ ఫెడ్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు మరియు ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల, ఎప్రిల్ నెలలో 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులకు గాను 1.22 లక్షల మెట్రిక్ టన్నులు, మే నెలలో 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 0.87 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడంపై కంపెనీ ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ నెలకు కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు ఇప్పటివరకు తక్కువగా సరఫరా చేసిన 1.21 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను జూలై నెలలోగా సరఫరా చేయాలన్నారు. ఒకవేళ కేటాయించిన ఎరువులను సరఫరా చేయని పక్షంలో అట్టి కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లావారిగా కేటాయించిన ఎరువులను, ఆ జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు కూడా జాగ్రత వహించాలని సూచించారు.

రాష్ట్రంలోని అన్ని మండలాలలో



రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువుల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మరియు మార్క్ ఫెడ్ ఎండి గారిని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి జిల్లాలోను కేవలం ఈ నెలకు సరిపడ ఎరువులనే కాకుండా, వచ్చే నెలకు సరిపడ ఎరువులను కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. రోజువారి కొనుగోళ్లను కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ఒకవేళ డీలర్లు %వజూశీం% ద్వారా అమ్మకాలు జరపకపోతే, ఆయా మండలాలలో ఉన్న నిల్వలు తెల్సుకొనే అవకాశం ఉండదని, కనుక అటువంటి డీలర్లు, వారికి ఎరువులు సరఫరా చేసే కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవల్సిందిగా డైరెక్టర్ గారిని ఆదేశించారు. ఈ సమావేశంలో 9 ఎరువుల కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్ష

తదుపరి వివిధ విత్తన కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రివర్యులు, జిల్లాల వారిగా అన్ని రకాల విత్తనాల లభ్యత, కొనుగోళ్ల వివరాలను తెలసుకొన్నారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, వరిలో సన్న రకాల విత్తనాలు, సివిల్ సప్లై వారు కొనుగోలుకు అనువుగా ఉన్నటువంటి రకాల లభ్యతపై ముఖ్యంగా దృష్టి సారించాలని, డైరెక్టర్ గోపి గారికి సూచించారు.

డైరెక్టర్ గోపిగారు మాట్లాడుతూ, గౌరవ మంత్రివర్యులు గారి ఆదేశాలతో అన్ని రకాల విత్తనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకున్నామని, 1.37 కోట్ల ఎకరాలకు సరిపడ వరి విత్తనాలు, ముఖ్యంగా సన్న రకాలు 24 లక్షల క్వింటాళ్లు, దొడ్డు రకాలు 10 లక్షల క్వింటాళ్లు విత్తనాలు, మొక్కజొన్న 6 లక్షల ఎకరాలలో సాగవుతుందని అంచనా వేసి 30 లక్షల క్వింటాళ్ల విత్తనాలను, కందులు 44 వేల క్వింటాళ్లు, పత్తి 98 వేల క్వింటాళ్లు (2,17,77,778 ప్యాకేట్లు) సోయాచిక్కుడు 32 వేల క్వింటాళ్ల విత్తనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా కల్తీ విత్తనాల విషయంలో గౌరవ మంత్రిగారి ఆదేశాల మేరకు పోలీసు శాఖ వారితో టాస్క్ పోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే 13 జిల్లాలలో 46 కేసులు పెట్టి 111 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, 323.2 క్వింటాళ్ల కల్తీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలనీ, అదేవిధంగా సీడ్ ఉత్పత్తి చేసే కంపెనీలను కూడా సీడ్ చట్టం పరిధిలోకి తెచ్చి, విత్తనోత్పత్తి రైతులు నష్టపోయిన సందర్భాలలో ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోపు సీడ్ యాక్ట్ ముసాయిదా సిద్ధం చేయాల్సిందిగా సెక్రటరీ రఘునందన్ గారికి సూచించారు. వచ్చే నెలలో మిర్చి విత్తన కంపెనీలు, నర్సరీల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని రకాల విత్తన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

♦ గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ : ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి సురేఖకి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. దాదాపు 110 సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి.

వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ... తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం వల్లే... ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రాజీవ్ యువ వికాసం, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి సురేఖ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్, సిద్ధిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ అధికారులతో పాటు ఇతర పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 110 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించగా, అందులో దాదాపు అన్ని సమస్యలు మంత్రి పరిష్కరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే ఉన్నదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం... ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని... తాము గత పాలకుల్లా నిరంకుశంతో ఉండబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుందని, మహాత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిట్టు చెప్పారు.

## శుభాన్షు శక్లా అంతరిక్షయాత్ర మరో సారి వాయిదా

హైదరాబాద్ :భారతీయ రెండో వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి తీసుకెళ్లే ఆక్సిమ్- 4 మిషన్ ప్రయోగం బుధవారం నాడు ఐదోసారి వాయిదా పడింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) పంపాల్సిన మిషన్ కోసం ఉపయోగించనున్నఫాల్కన్ 9 రాకెట్ లో సాంకేతిక లోపం కారణంగా వాయిదా పడింది. రాకెట్ లో లోపాన్ని సవరించే కార్యక్రమం సాగుతోందని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో స్పేస్ ఎక్స్ పేర్కొంది.

అయితే, ప్రయోగానికి కొత్త తేదీని ఇంకా ప్రకటించలేదు.ఫాల్కాన్ -9 ఆక్సిమ్ -4 ప్రయోగానికి ముందు పోస్ట్ స్టాటిక్ ఫైర్ బూస్టర్ తనిఖీలలో ఎల్ఓఎక్స్ లీక్ ను గుర్తించారు. ఎల్ ఓఎక్స్ లీక్ అనేది ఆక్సిజన్ లీక్ ను సూచిస్తుంది. ఆ లీక్ నివారించేందుకు తగిన మరమ్మతులు పూర్తి చేసేందుకు మరికొంతవ్యవధి అవసరం. అది పూర్తయిన తర్వాత కొత్త ప్రయోగ తేదీని ప్రకటించనున్నట్లు స్పేస్ ఎక్స్పేర్కొంది.

## కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయిన కెసిఆర్

విచారిస్తున్నప్పుడు ఆరోగ్యం సరిగాలేదు బహిరంగ విచారణ కాకుండా..వ్యక్తిగతంగా విచారించండి



హైదరాబాద్ జూన్ 11 : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యారు. కమిషన్ చీఫ్ పిసి ఘోష్ కెసిఆర్‌ను విచారిస్తున్నప్పుడు ఆరోగ్యం సరిగాలేదని కమిషన్‌కు ఆయన తెలిపారు. బహిరంగ విచారణ కాకుండా..వ్యక్తిగతంగా విచారించాలని చంద్రశేఖర్ రావు కోరడంతో కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. కమిషన్ హాల్‌లో కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. హాల్‌లో కమిషన్ చైర్మన్ జస్టిస్ పిసి ఘోష్, కమిషన్ కార్యదర్శి మురలీధర్, కెసిఆర్ మాత్రమే ఉన్నారు. కెసిఆర్ తో ముఖాముఖి విచారణ కొనసాగుతుంది. బిఆర్ కె భవన్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. పోలీసులకు, బిఆర్ఎస్ కార్యక్తరల మధ్య తోపులాట జరిగింది.

## కరోనా వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

న్యూ డిల్లీ జూన్ 11: దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. గత కొన్నిరోజులుగా అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీకి ముందు మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టు చేయించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదిస్తోంది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది.

# సంపాదకీయం

## సాగు ఇక ముందుకు సాగేనా?

ప్రపంచంలో సాగు విఫలించడం చేత ఏర్పడే ఆహార కొరత వల్ల సంభవించే కరువుల గురించి బైబిల్ వృత్తాంతాలు, భారతీయ సాహిత్యం, పురాతన గ్రంథాల్లో మనం వింటున్నాం. వీటిని ప్రాచీన ప్రజలు దైవిక శిక్షలుగా, పాప పరిణామాలుగా పరిగణించేవాళ్లు. ఇవి అప్పటి పోరుమాజం జీవన విధానాన్ని ప్రభావితం చేసేవి. ఆధునిక ప్రపంచంలో కరువులకు అనేక కారణాలున్నాయి. అందులో ప్రధానంగా రాజకీయ ఉద్రిక్తతలు, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక అసమానతలు, వనరుల కోసం పోటీ లాంటివి కీలక విషయాలు. కాగా, వీటికి మించి, అంతర్రాష్ట్ర విచ్ఛిన్నాలు, చట్టపరంగా లేకపోవడం, ఉగ్రవాద గ్రూపులు విస్తృతంగా పెరగడంతో యుద్ధాలు, సాయుధ పోరాటాలు కరువులకు దారితీస్తున్నాయి. అయితే, ఆధునిక ప్రపంచంలో యుద్ధాలు, సాయుధ పోరాటాల స్వభావం గణనీయంగా మారిపోయింది. సాంకేతిక పురోగతి వల్ల ప్రాణాంతక ఆయుధాలు, సైబర్ దాడులు, డ్రోన్ లాంటి ఆయుధీకరణతోపాటు జీవాయుధాలు వినియోగంతో యుద్ధాల లక్ష్యాలు మారిపోయాయి. బయోటెర్రరిజం మానవులు, పశువులు, పంటలకు హాని కలిగించడానికి లేదా చంపడానికి ఉపయోగించే విషపూరిత పదార్థాలు లేదా వ్యాధులు వ్యాప్తి చేసి దేశ ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసి దేశాన్ని కరువులోకి నెట్టే ప్రమాదం ఉంది. వ్యవసాయాన్ని నాశనం చేయడానికి జీవసంబంధమైన ఏజెంట్లను ఉద్దేశపూర్వకంగా ఉపయోగించడాన్ని 'ఆగ్రో టెర్రరిజం/ వ్యవసాయ ఉగ్రవాదం' అని పిలుస్తారు. జీవుల ఒక భైన పరిశోధకుడు ప్రమాదకరమైన పంటలను నాశనం చేసే శిలీంధ్రాన్ని అమెరికాలోకి అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుబడటంతో వ్యవసాయ- ఉగ్రవాదం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం, ఆర్థిక పోటీ మారుతున్న నేపథ్యంలో వ్యవసాయంపై దాడులు పెరిగే ప్రమాదం ఉంది. దేశంలో సాగు చేస్తున్న పంటలను లక్ష్యంగా చేసుకొని పంటలను తీవ్ర నష్టానికి గురి చేయడానికి దీని ఉపయోగించవచ్చు. వ్యవసాయ ఉగ్రవాదంతో వ్యవసాయ రంగంపై ( %ఖర్తఆఉఔఇఫ్ఘరర్వ వవఏ-శీఈ%) ప్రత్యక్ష లేదా పరోక్షంగా దాడుల చేసే దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి పన్నాగాలు పడే అవకాశం ఉంది. ఆగ్రో టెర్రరిజం అన్నది ప్రపంచంలో కొత్త కాదు పురాతన కాలం నుండి అంటు సూక్ష్మజీవులు లేదా జీవసంబంధమైన విష పదార్థాలను యుద్ధంల్లో ఉపయోగించారు. 660 బిసి, అస్సిరియన్లు శత్రువుల నీటి వనరులను కలుషితం చేయడానికి రై ఎర్గోట్ (క్లావిసెప్స్ పర్పురియా) కలిగిన మైకోటాక్సిన్ను ఉపయోగించారు. 20వ శతాబ్దంలో, మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్లు శత్రువుల గుర్రాలకు హాని కలిగించేందుకు గ్లాండర్లను (బుర్ఖోల్డెరియా మల్లె), ఆంత్రాక్స్ (బాసిల్లస్ ఆంత్రాసిస్), ఆహార ధాన్యపు పంటలపై శిలీంధ్రాలను ఉపయోగించారని ఆరోపణలున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మొదట్లో జపాన్లో వరి పంటను నాశనం చేయాలని అమెరికా ప్రణాళిక వేసిందని, కానీ తరువాత జపాన్‌ను లొంగిపోయేలా అణుబాంబును ఉపయోగించాలని నిర్ణయించుకుందని ఆరోపణలున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న మన దేశంలో సుమారుగా 156.06 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ యోగ్యమైన భూమితో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ యోగ్యమైన భూమిని కలిగి ఉంది. దేశవ్యాప్తంగా మొత్తం పంట విస్తీర్ణం 219.16 మిలియన్ హెక్టార్లు (2022) కాగా, 2023-24లో దేశంలో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 3322.98 లక్షల మెట్రిక్ టన్నులు. 2024- 25 ఆర్థిక సర్వే ప్రకారం, దేశ జనాభాలో సుమారుగా 45.8 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారు. అందువల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముకగా నిలుస్తుంది. ఈ విధంగా దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన వ్యవసాయ రంగం అభివృద్ధికి అగ్రి టెర్రరిజం అనేది గొడ్డలి పెట్టువంటిది.మానవ ఆరోగ్యానికి హాని కల్గించే బయోవార్ కంటే వ్యవసాయ ఉగ్రవాదం అమలు చేయడానికి చాలా సులభం. ఎందుకంటే శత్రువుల లక్షలైనా వ్యవసాయ భూములు విస్తీర్ణంలో చాలా పెద్దవిగా, పేలవమైన నిఘా కలిగి ఉంటాయి. మన దేశంలో కేవలం వరి, గోధుమలు కలిపి దాదాపుగా 80 మిలియన్ల హెక్టర్లలో (2022 -23) పండిస్తున్నారు. ఈ విధంగా ఏక పంటల సంస్కృతి ఉన్న దేశంలో వ్యవసాయ ఉగ్రవాద కార్యకలాపాలకు మరింత సులభతరమవుతుంది. అంతేకాకుండా, పంటల్లో ఒకసారి స్థాపించబడిన వ్యాధి కారకాలు/ తెగుళ్లు నిర్మూలించడం కష్టం. ఫలితంగా వరుస పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అదే విధంగా, భారతదేశం 15,106.7 కి.మీ భూ సరిహద్దును, ద్వీపభూభాగాలతో సహా 7,516.6 కి.మీ తీరప్రాంతాన్ని కలిగి వుండడం వల్ల వ్యవసాయ ఉగ్రవాదానికి పాల్పడడానికి మరింత సులభమవుతుంది. ఈ తరుణంలో దేశ వ్యవసాయ రంగాన్ని శత్రువు మూకల దాడులను నుండి కాపాడి దేశప్రజలకు సరిపడా ఆహార భద్రతా కల్పించడానికి సరైన జీవభద్రతా చాలా అవసరం.

మన దేశంలో జీవభద్రతను కాపాడుకోవడానికి భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్), రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు (ఎస్ఎయుఎస్), రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యవసాయ విభాగాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జిఒఎస్), గుర్తింపు పొందిన ప్రైవేట్ సిబ్బంది మొదలైన అంతర్ -ప్రభుత్వ సంస్థల చేత అతిపెద్ద మొక్కల సంరక్షణ నెట్వర్క్ను కలిగి ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజ్ (డిపిపిక్యూ ఎస్) అనేది భారతదేశ జాతీయ మొక్కల రక్షణ సంస్థ (ఎన్పిపిఒ), డిపిపిక్యూ ఎస్ ద్వారా దేశంలో సురక్షితమైన వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, ఫైటోసానిటరీ తనిఖీ, చికిత్స, ధ్రువీకరణ మొదలైన వ్యవసాయ వస్తువుల ఎగుమతికి సంబంధించిన అన్ని ఫైటోసానిటరీ బాధ్యతలను ఇది చేపడుతుంది.అదే విధంగా, దేశంలో 'విధ్వంసక కీటకాలు తెగుళ్ల చట్టం- 1914 ద్వారా పంటలకు విధ్వంసం కలిగించే లేదా హాని కలిగించే కీటకాలు, శిలీంధ్రాలు లేదా ఇతర తెగులు ప్రవేశించకుండా నిరోధించడం. అంతేకాకుండా భారతదేశం ఎఫ్ఎఒ అంతర్జాతీయ మొక్కల రక్షణ సమావేశం (ఐపిపిసి)లో సంతకం చేసిన సభ్యదేశం. అందుకనుగుణంగా, ప్లాంట్ క్వారంటైన్ (భారతదేశంలోకి దిగుమతి నియంత్రణ) ఆర్డర్, 2003 ప్రకారం ద్వారా దేశం మొత్తం మీద 46 ఓడరేవులు, 24 విమానాశ్రయాలు, 24 ల్యాండ్ కస్టమ్ స్టేషన్లు సహా మొత్తం 94 ఎంట్రీ పాయింట్లతోపాటు, 77 ఇన్ల్యాండ్ కంటైనర్ డిపో/ కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, 11 విదేశీ పోస్టాఫీసుల్లో మొక్కలు/ మొక్కల పదార్థాల ప్రవేశానికి నోటిఫై చేయబడ్డాయి. వీటి ద్వారా దేశంలోకి ఎగుమతి, దిగుమతి చేయబడుతున్న వ్యవసాయ ఉత్పత్తుల ఫైటోసానిటరీ సర్టిఫికేషన్ కూడా అంతర్జాతీయ మొక్కల రక్షణ సమావేశం (ఐపిపిసి)- 1951 ప్రకారం చేపడుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో జీవసంబంధమైన ఆయుధాలను నియంత్రించడానికి బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్ (బిడబ్లుసి) -1972 ఏర్పాటు చేయ్యబడింది. బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్ ప్రకారం సభ్యదేశాలు జీవాయుధాలను అభివృద్ధికి, ఉత్పత్తికి, నిల్వచేయడానికి, సంపాదించడానికి లేదా వాడకాన్ని సమర్థవంతంగా నిషేధిస్తుంది.

2025 నాటికి, బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్లో 189 దేశాలు ఈ ఒప్పందాన్ని ఆమోదించాయి, దానికి కట్టుబడి ఉన్నాయి. భారతదేశం 1973లో బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్పై సంతకం చేసి జీవ, విష ఆయుధాల అభివృద్ధి పూర్తిగా నిషేధించడానికి మద్దతు తెలిపింది. అయితే, ఈ ఒప్పందంపై సంతకం చేసినప్పటికీ, కొన్ని దేశాలు జీవసంబంధ ఆయుధ సౌకర్యాలను అభివృద్ధి చేస్తూనే ఉన్నాయని ఆరోపణలున్నాయి, అందులో 1990ల ప్రారంభంలో సోవియట్ యూనియన్, 1980 లో ఇరాన్- ఇరాక్ యుద్ధం సమయంలో ప్రధాన ఆహార పంటలపై దాడి చేయడానికి వివిధ రకాల జీవసంబంధ ఆయుధ సౌకర్యాలను కలిగి వున్నాయని అనేక రకాల కథనాలు వెల్లడించాయి. ఈ తరుణంలో వ్యవసాయ ఉగ్రవాదాన్ని నివారించడానికి నిఘా, భద్రత, బలమైన అత్యవసర ప్రతిస్పందనను అనుసంధానం చేసే బహుముఖ విధానం అవసరం. అందుకు దేశవ్యాప్తంగా వ్యాధి కారకాలు, తెగుళ్ల డేటాబేస్లను అభివృద్ధి చేసి స్పష్టమైన కమ్యూనికేషన్ విధానాల ద్వారా దేశంలోనే అన్ని ప్రవేశ ద్వారాలకు సమాచారాన్ని చేకూర్చి అధునాతన సాంకేతిక విధానాల చేత కఠినమైన పరిశుభ్రత ప్రోటోకాల్లను పాటించడం ద్వారా వ్యవసాయ ఉగ్రవాదాన్ని అరికట్టి దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవచ్చు.

# బాలల సంక్షేమమే సమాజ సంక్షేమం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వివిధ దేశాలలో చట్టాలు ఎన్ని చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. ప్రపంచంలో అసంఘటిత రంగంలో బాల కార్మికుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఉదాహరణకు ఇళ్లలో పనిచేసే బాలలు. వాస్తవానికి అనేక సందర్భాల్లో బాలకార్మిక వ్యవస్థ ప్రభుత్వ లెక్కల్లోకి రాదని కూడా జాతీయ బాలల హక్కుల కమిషన్ పేర్కొంటోంది. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగంమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. బడి మానేసిన ప్రతి పిల్లవాడూ అనివార్యంగా బాలకార్మికుడిగానే జీవిస్తున్నాడని వివిధ అధ్యయనాలు తెలియ జేస్తున్నాయి. ఫలితంగా బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు పెరుగు తున్నాయి. 2005 నాటికి జాతీయ బాలల కార్యాచరణలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిషేధంతో పాటు బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని లక్ష్యంగా పెట్టు కున్నారు. కానీ, ఈ లక్ష్య సాధనలో విఫలమయ్యాం. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం జరుపు కుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. అందమైన బాల్యాన్ని లేకుండా చేయడం అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన. బాలకార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్నా లేదా బాల్య వివాహాలను పూర్తిగా నిషేధించాలన్నా ముందు జరగాల్సింది సార్వత్రిక ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవడం. అందుకే విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. చట్టం అమల్లో భాగంగా బడి బయట ఉన్న పిల్లలను, మధ్యలో మానేసిన వారిని తిరిగి బడిలో చేర్పించడం సవాలుగా మారింది. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనం దించడమూ ఒక సవాలే. మధ్యలో బడి మానేయకుండా చూడటానికి ఎనిమిదో తరగతి వరకూ పిల్లలకు డిటెన్షన్ పద్ధతి ఉండకూడదనిబీ వీరిని సమగ్ర, నిరంతర మూల్యాంకన పద్ధతి ద్వారా పరీక్షించాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. బాలలు బాల కార్మికులుగా మారకుండా చేసేందుకు విద్యాహక్కు చట్టంలో అనేక ఇతర నిబంధనలూ ఉన్నాయి. విద్యా సంవత్సరంలో ఏ సమయంలో వచ్చినా తగిన తరగతిలో చేర్చుకోవాలి. అవసరమైన అదనపు శిక్షణ ఇవ్వాలి. దండన లేని బోధన అందించాలి. బడిలో ఉండాల్సిన పిల్లలు అందులో



చేరక పోవడానికి, మధ్యలో బడి మానేసి బయట ఉండటానికి తల్లిదండ్రుల పేదరికం, సామాజిక వెనక బాటుతనంబీ పిల్లలకు అనుకూలంగా లేని బోధనాంశాలు, బోధనా ప్రణాళిక తదితర కారణాలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. వయసుకు తగని ఆర్థిక కార్యకలాపాలు, వృత్తుల్లో పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణ కల్పిస్తోంది. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి భారత ప్రభుత్వం త్రిముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. మొదటిది: బాల కార్మిక చట్టాల అమలుబీ రెండోది: బాలల సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన, అమలుబీ మూడోది: బాల కార్మిక వ్యవస్థ అధికంగా ఉన్న ప్రదేశాలు, రంగాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా పథకాలను అమలు చేయడం. 1986లో చేసిన బాల కార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం నోటిఫై చేసిన ప్రమాదకర వృత్తుల్లో బాలకార్మికులుండటాన్ని నిషేధిస్తోంది. ప్రస్తుతం ఇలాంటి 18 ప్రమాదకర వృత్తులను, 65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు. రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. బాలలు ఆరోగ్యంగా జీవించే హక్కు వుంది, సామాజిక భద్రత పొందే హక్కువుంది. ఉచిత నిర్బంధ విద్యను పొందడం బాలల హక్కు. బాలలకు విశ్రాంతిగా వుండే హక్కువుంది. ఆటలు వినోద కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు వుంది. ప్రమాదకరమైన పనులు గనుల్లో, పేలుడు పదార్థాల తయారీలో, హెూటళ్ళలో బాలల్ని పని చేయించరాదు. మారక ద్రవ్యాల నుండి బాలలను దూరం చేయాలి. వారికి అందుబాటులో వుంచడం, వారి ద్వారా తెటప్పించు కోవడం నేరం.బాలల్ని నిర్బంధించరాదు. లైంగిక ధూషణ చేయరాదు. బాలల సంక్షేమానికై దోపిడి ఏ రూపంలో వున్నా ప్రభుత్వాలు నిషేధించాలి. 18 సంవత్సరాలలోపు వయస్సు బాలల్ని విడుదల చేయటానికి వీలులేని నేరాలకు ఉరి శిక్షగాని, యావజ్జీవ శిక్షగాని విధించరాదు. భారత దేశంలో పుట్టిన 12 మిలియన్ల బాలికల్లో 3 మిలియన్ల మంది తమ 15వ పుట్టిన రోజును, ఒకమిలియన్ మంది తమ మొదటి పుట్టిన రోజును జరుపు కోకుండానే మరణిస్తున్నారు. లింగ విచక్షణ వల్ల ప్రతి ఆరుగురిలో ఒక బాలిక చావుకి గురవుతుంది. 50% బాలబాలికలకు పోషకాహారం అందడం లేదు. బాలురలో 5 గురిలో ఒకరు, బాలికలలో ఇద్దరిలో ఒకరు పోషకాహారం పొందడం లేదు. ఇక 2 సం.ల వయస్సు లోపు శిశువులలో 58% మందికి పూర్తిగా వాక్సినేషన్ అందడం లేదు. 24% పిల్లలకి ఎలాంటి వాక్సినేషన్ ఇవ్వలేదు. దేశంలో 60% పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. దేశంలోని వ్యాపార లైంగిక వృత్తుల్లో 40% బాల బాలికలే. ''ఇంటర్ నేషనల్ సెంటర్ ఆన్ లేబర్" నివేదిక ప్రకారం దేశంలో 25 మిలియన్ల నుంచి 30 మిలియన్ల వరకు బాల కార్మికులున్నారు. దేశంలో 50% బాలలు పాఠశాలలకే వెళ్ళడం లేదు. ఇలా చెప్పుకొంటూ పోత్తే దేశంలో బాలల జీవితం కన్నీటిమయం. నేటి బాలలే రేపటి పౌరులు. నవభారత నిర్మాతలు. ఈ మాటలు వినడానికి వింపుగా వున్నాయి. కాని పైన వివరించిన స్థితిగతులు పరిశీలిస్తే రేపటి పౌరులకు మనం ఇస్తున్న ప్రోత్సాహం ఇదా? అని ఆలోచించక తప్పదు. ప్రపంచంలో మరే దేశంలో లేనంత పెద్ద సంఖ్యలో పిల్లలున్న దేశం మనదే. దేశంలో నేడు 18 సంవత్స రాలలోపు వున్న వారి సంఖ్య 45 కోట్లు. ఇటువంటి యవతరాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచి ఆరోగ్యకరమైన పౌరులుగా తీర్చి దిద్దాల్సిన భాధ్యత అందరిపై ఉన్నది. తల్లిదండ్రులు తమ బిడ్డలకు సకాలంలో వాక్సినేషన్ ఇప్పించాలి. విద్యను అందించాలి. ప్రభుత్వం ఆర్యోగ్య, విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలి. సమాజంలోని అందరూ బాలల సంక్షేమం తమ సంక్షేమంగా భావించి సంవత్సరంలో ఒక్కరోజు తమ సంపాదనను పిల్లల సంక్షేమానికి విరాళంగా ఇవ్వాలి. 'నేటి బాలలే రేపటి పౌరులు" అనేది నినాదం కాకుండా విధానంగా మారితే దేశంలో బాలల జీవితం ఆనంద దాయకం. మరి ఆరోజుకై అందరం స్పందిద్దాం.

# విశ్వమానవుడు సి.నా.రె

సి.నా.రె అనే మూడక్షరాలు తెలుగు, ఉర్దూ, సంస్కృతం మూడు భాషల సంగమం. సాహిత్య లోకం, సినీ లోకం, అధ్యాపక లోకం అనే మూడు లోకాల మిశ్రమం. డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజీపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' %-% అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిరపడింది. హనుమాజి పేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటినుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునే వారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించే వారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథా గానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే – అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు వ్రాసిన "మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో" అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు "వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె ఉన్నవాని కింతన్న వీడుదా మన్న గుండె లేదాయె" వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో –విజయంబు సాధించినావా – విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియట్ (1948%-%49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమం లోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక %-% 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీ కవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954%-%55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958 59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో 'ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై, 1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి "ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..."పేరేమో సింగిరెడ్డి నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయ కవిత చదవగాబీ సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4 -9- 1981 నుండి 7 -8- 1985 వరకు, సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింప బడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో ''మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు"నిర్వహించింది ఈ తెలుగు విశ్వవిద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హెూదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయం లోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, %-% 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని' 'విశ్వంభర'ను నిర్మించడంలో, 'మట్టీ మనిషీ ఆకాశం' వంటి వచన కవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతు వర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్య రచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే,



1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలన చిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్ర జైన్, ఉషా ఖన్నా, బప్పీ లహరి వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు. నారాయణ రెడ్డి, హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ 2017, జూన్ 12 సోమవారం రోజున ఉదయం ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# తెలుగు సినిమా ఆద్యుడు

తెలుగు సినిమా చరిత్రను పరిశీలించిన ప్రతీసారీ ముందు కనిపించే వ్యక్తిత్వం హెచ్.ఎం. రెడ్డి %-% హనుమప్ప మునియప్ప రెడ్డి. ఆయన తెలుగు సినిమాకు శబ్దాన్ని ఇచ్చిన దర్శకుడు, తొలి టాకీ చిత్రానికి దర్శకుడు, నిర్మాణానికి పునాదులు వేసిన విజనరీ. 1892 జూన్ 12న మద్రాసు ప్రెసిడెన్సీ లోని అనంతపురం జిల్లా చిత్తంపల్లి గ్రామంలో జన్మించిన ఆయన, బాల్యంలో నుంచే నాటకాలపై మక్కువ కలిగి, అనంతపురంలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. తరువాత ముంబైకి వెళ్లిన హెచ్.ఎం. రెడ్డి, అక్కడి రాయల్ టర్ఫ్ క్లబ్లో ఉద్యోగం చేస్తూ, సినిమాలపై ఆసక్తిని పెంచుకున్నారు. కొల్హాపూర్లో బాబురావు పెయింటర్ వద్ద దర్శకత్వ విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం, బొంబాయిలో అర్దేషిర్ ఇరానీ స్థాపించిన ఇంపీరియల్ ఫిలిం కంపెనీలో చేరి, స్క్రిప్టింగ్, సహాయ దర్శకత్వంలో అనుభవాన్ని సంపాదించారు. భారతదేశ తొలి టాకీ చిత్రం "ఆలం ఆరా" (1931) విజయాన్ని చూసిన వెంటనే, తెలుగులో కూడా టాకీ చిత్రాన్ని తీసే సంకల్పంతో ఆయన ముందు కొచ్చారు. ధర్మవరం రామకృష్ణమా చార్యుల రచన ఆధారంగా, ముంబైలోని ఇంపీరియల్ ఫిలిం కంపెనీ భాగస్వామ్యంతో 1931లో "భక్త ప్రహ్లాద" చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించారు. సెప్టెంబరు 15న విడుదలైన ఈ చిత్రం తెలుగు సినీ చరిత్రలో ఓ శాశ్వత స్థానాన్ని సంపాదించగా, హెచ్.ఎం. రెడ్డి పేరు తొలి తెలుగు టాకీ దర్శకుడిగా చరిత్రలో మిగిలి పోయింది. ఆయన చిత్రాలు పౌరాణికం నుంచి సామాజిక అంశాల వరకు విస్తరించాయి. "ద్రౌపదీ వస్త్రాపహరణం" (1936) వంటి పౌరాణిక చిత్రాలతో పాటు, "ఇలవేలుపు" (1951), "నిర్దోషి" (1951), "ఎవరు దొంగ" (1961), "పూజ" (1967) వంటి సామాజిక చిత్రాలతోనూ ఆయన విలక్షణతను చూపించారు. కథన శైలిలో లోతు, పాత్రలలో సజీవత, సాంకేతిక నైపుణ్యంలో చాతుర్యం ఆయన దర్శకత్వాన్ని ప్రత్యేకంగా నిలిపాయి. కమలాకర కామేశ్వరరావు, సదాశివ బ్రహ్మం, కొండముది గోపాల రాయ శర్మ, మల్లాది వెంకటకృష్ణ శర్మ, కొవ్వలి, భమిడిపాటి కామేశ్వర రావు, శ్రీశ్రీ – ఇలా ఎందరో మహామహులను వెండి తెరకు పరిచయం చేసిన ఘనులు హెచ్.ఎమ్.రెడ్డి కేవలం సినిమాలు తీయడమే కాకుండా, పరిశ్రమకు మౌలిక నిర్మాణాన్ని కల్పించాలన్న లక్ష్యంతో 1947లో చెన్నైలో "రోహిణి పిక్చర్స్" అనే తొలి తెలుగు నిర్మాణ సంస్థ స్థాపించారు. ఈ సంస్థ ద్వారా పలు ప్రతిభావంతులను తెలుగు సినీ ప్రపంచానికి పరిచయం చేశారు. తరువాతి రోజుల్లో వచ్చిన బి.ఎన్. రెడ్డి, కె.వి. రెడ్డి, ఎల్.వి. ప్రసాద్ వంటి దర్శకులపై ఆయన ప్రభావం స్పష్టంగా కనిపించింది. మద్రాసులో రోహిణి స్టూడియో కట్టారు. ప్రయోగాలు చెయ్యడంలో కూడా హెచ్.ఎమ్.దిట్ట. అంతవరకూ విలన్ వేషాలే వేస్తున్న ముక్కామలని నిర్దోషిలో హీరోని చేశారు. వాంప్ వేషాలు ఎక్కువగా వేసిన అంజలీ దేవిని నిర్దోషి (1951) తో హీరోయిన్ని చేశారు. నిర్దోషిలో ఓ చిన్నవేషంలో కనిపించిన కాంతారావుని ప్రతిజ్ఞతో హీరోని చేశారు. అలాగే ప్రతిజ్ఞలో విలన్ రాజనాలకు అదే తొలిచిత్రం. సినిమాను కేవలం వినోదంగా కాకుండా, సమాజంలోని సమస్యలపై చైతన్యం కలిగించే మాధ్యమంగా ఆయన అభివృద్ధి చేశారు. పాత్రలలో తాత్వికత, కథలలో సందేశాత్మకత, దృశ్యాలలో నైతికతను సమపాళ్లలో మిళితం చేసి ప్రేక్షకుల మనస్సుల్లో స్థిరమైన ముద్రవేశారు. హెచ్.ఎం. రెడ్డి 1960 జనవరి 14న కన్ను మూశారు. కానీ ఆయన సేవలు, భవిష్యత్ తెలుగు సినిమాకు పునాదులుగా నిలిచిన మార్గదర్శకత్వం, ఆయన సినిమాల్లో ప్రతిఫలించిన విజ్ఞాన దృష్టి, నేటికీ సినీ చరిత్రలో జీవించిపోతున్నాయి. తెలుగు చలనచిత్రం రూపు దిద్దుకున్న దశలో ఆయన చూపిన దిక్సూచి, నేటి తెలుగు సినీ రంగపు శక్తివంతమైన వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచింది. తెలుగు సినిమా పితామహుడు అనిపించుకున్న హెచ్.ఎం. రెడ్డి కళా తపస్సు, సంకల్ప బలం, సాంకేతిక సాహసాన్ని మరవ లేము. ఆయన పాటించిన మార్గం, చూపిన దారిలోనే తెలుగు సినిమా వృద్ధి చెందింది. ఆయన ఆవేశం, ఆలోచన, ఆరాధన ఇవన్నీ కలిసిన రూపమే నేటి తెలుగు సినిమా మహా సాగరం.

# ఆర్టీసీ కార్మిక సమస్యలు పై ప్రభుత్వం స్పందించాలి

- కార్మిక సంఘాలుతో చర్చించాలి
- సమస్యలపై ఎస్.డబ్ల్యూ.ఎఫ్.మహాసభ లో చర్చ
- రాష్ట్ర 4 వ మహాసభ లోగో, పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్,జూన్ 11(ప్రుదయం పతినిధి): ఆర్టీసీ కార్మికుల సమస్యల పై ప్రభుత్వం స్పందించాలని, అలాగే కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తి వేసి వారితో చర్చించి పరిష్కరించాలని ఎన్.డబ్ల్యూ.ఎఫ్.రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు అన్నారు.ఎస్.డబ్ల్యూ.ఎఫ్.రాష్ట్ర 4 వ మహాసభ లు 2025 జూన్ 21,22 తేదీలలో జరుగుతున్న సందర్భంగా మహాసభ లోగోను, పోస్టర్ ను బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఎస్.డబ్ల్యూ.ఎఫ్.నిబంధనావళి ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారిమహాసభ లు జరుగుతాయని,రెండు మహాసభల మధ్య కాలంలో ఆర్టీసీ పరిస్థితి, కార్మికుల పరిస్థితి, చేసిన ఆందోళన లు, వచ్చిన అనుభవాలను సమీక్ష చేసుకొని, రాబోయే రెండు సంవత్సరాలకు కర్తవ్యాలు రూపొందించుకొంటామని వారు అన్నారు. ఈ సమీక్ష కాలంలో రాష్ట్రం లో ప్రభుత్వాలుమారినా అవి పాటించే విధానాలలో మార్పు లేదని వాటన్నింటిని ఈ మహాసభ లో చర్చిస్తామని అన్నారు. అలాగే ఆర్టీసీ కార్మికుల మధ్య సంపూర్ణ ఐక్యత సాధించడం వైపు ఉన్న ఆటంకాలు, ఎస్.డబ్ల్యూఎఫ్ చేస్తున్న కృషిని గురించి మహాసభ చర్చించబోతున్నదని అన్నారు. సంస్థ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణకు కొనసాగించాలిసిన కృషి, 2025 జులై 9 న జరుగనున్న సార్వత్రిక సమ్మె జయప్రదం, మహిళలు, రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేకంగా మహాసభ చర్చించనున్నదని వారు తెలిపారు. ఎస్.డబ్ల్యూ.ఎఫ్. ఏర్పాటు తర్వాత ప్రధమ మహాసభ కు (1982 నవంబర్ ) ఖమ్మం అతిద్యం ఇచ్చిందని, 43 సంవత్సరాల తర్వాత తిరిగి ఆతిద్యం ఇస్తున్నదని అన్నారు. సంఘం 4 వ మహాసభ కు ఏ.ఐ.ఆర్.టీ.డబ్ల్యూ.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య గారు ముఖ్య అతిథి గాను, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుభాస్కర్, ఏ.ఐ.ఆర్.టీ.డబ్ల్యూ.ఎఫ్. జాతీయ కార్యదర్శి తమిళనాడు ఆర్టీసీ కార్మిక నాయకులు అర్ముగ నయనార్, వర్కింగ్ ఉమెన్స్ కో ఆర్డినేషన్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమ తెలంగాణ పబ్లిక్ %డ% ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీకాంత్, ఏపీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్.అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సి హెచ్. సుందరయ్య గారు, పి. అయ్యపు రెడ్డి గారు అతిధులు గా హాజరు అవుతున్నారని తెలిపారు.జులై 21 ఉదయం 10.30 గంటలకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు పతాకావిష్కరణ తో మహాసభ లు ప్రారంభం అవుతాయని వివరించారు.

# పునఃప్రారంభమైన అంగన్వాడి కేంద్రాలు

## - చిన్నారులకు గ్రాండ్ వెల్కమ్





హైదరాబాద్,జూన్ 11(ప్రుదయం పతినిధి): వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి. అమ్మ మాట అంగన్వాడి బాట బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించి అంగన్వాడి కేంద్రాల వద్ద చిన్నారులకు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు స్వాగతం పలికారు.మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభ దినం సందర్భంగా ప్రత్యేకంగా 'ఎగ్ బిర్యానీ' లంచ్‌లో వడ్డించారు. పిల్లలు ఆనందంగా భోజనం చేయగా, ఎగ్ బిర్యానీను ఎంతో ఉత్సాహంగా ఆస్వాదించారు.తెలంగాణ చరిత్రలో తొలిసారిగా అంగన్వాడి కేంద్రాల్లో వెరైటీ ఫుడ్‌గా ఎగ్ బిర్యానీ వడ్డించడం గమనార్హం. ప్రతి రోజు ఒకే రకమైన భోజనం కాకుండా చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా ఆహారంలో మార్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వీలైన చోట్ల చిన్నారులకు వెరైటీ ఫుడ్ అందించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ తరహా పోషకాహారం అందించడం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అడ్మిషన్లు, హాజరు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. టేస్ట్, న్యూట్రిషన్ రెండింటినీ సమపాళ్లలో అందిస్తూ అంగన్వాడీలపై పిల్లలు, తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుందన్న విశ్వాసంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు పదుల సంఖ్యలో అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అందిస్తున్న ఆహారం, విద్యా సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలను స్వయంగా పరిశీలించిన కమిషన్ హర్షం వ్యక్తం చేసింది.హైదరాబాదులోని సైదాబాద్ లో గల సింగరేణి కాలనీలో అంగన్వాడి కేంద్రంలో వడ్డించిన ఎగ్ బిర్యానినీ చిన్నారులు ఎంజాయ్ చేశారు. చిన్నారుల అభిరుచి మేరకు మంత్రి సీతక్క ఆదేశానుసారం మొదటిరోజు ఎగ్ బిర్యానీ వడ్డించినట్లు అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో అంగన్వాడి కేంద్రాల బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో అంగన్వాడి కేంద్రాల్లో కనీసం కోడిగుడ్లను కూడా ఇవ్వటం లేదు. అలాంటిది తెలంగాణలో ఏకంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యాని వడ్డించడం విశేషం.

# ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.





మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 11(ప్రుదయం ప్రతినిధి): సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు (70) దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

## జిల్లా విద్యాధికారి కె రాము



ధర్మపురి జూన్11(వుదయం విలేకరి):ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా విద్యాధికారి కె రాము పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కమలాపూర్ గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి కె రాము ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పిం చాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు నూనావత్ రాజేష్ తన ముగ్గురు పిల్లలు అనిరుధ్, అన్విత,అక్షర లను కమలాపూర్ ప్రభుత్వ పాఠశాల లో చేర్పించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి జరుగుతుందని,అర్హత కలిగిన, అనుభవజులైన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.మండల విద్యాధికారి సీతా లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్,ఆసిఫ్,రాజేష్,ప్రీతి, సంపూర్ణ, వేంకటవ్వ గ్రామ పెద్దలు వెల్ముల సతీష్,కుమ్మరి తిరుపతి, కుమ్మరి.రవి,ఒడ్డేటి భూమయ్య, ఒడ్డేటి నరేష్,సత్తంశెట్టి అనిల్, కుమ్మరి రాజన్న,ఆకుల ప్రసాద్ సి ఆర్ పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి తరలింపు పై బిజెపి ఆమరణ నిరాహార దీక్ష

## జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్




నారాయణపేట టౌన్ జూన్11(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రి తరలింపు పై బిజెపి ఈనెల 13న 24 గంటల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ తెలిపారు. స్థానిక జిల్లా ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు, అఖిలపక్ష సమావేశానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్ణిక కన్స్ట్రక్షన్ పేరు పైన నిర్మించిన ఆసుపత్రి 20 ఏళ్ల లోపే కూలిపోవడానికి గల కారణాలు ఏమిటని వారు ప్రశ్నించారు? పేద ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న ఆసుపత్రిని జిల్లా కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయడంలో అంతర్యం ఏమిటని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. అంతేకాక జిల్లా చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు సైతం అనుకూలంగా ఉన్న ఈ ఆసుపత్రి ప్రస్తుతం దూరంగా వెళ్లిపోవడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లా అయిన ఆసుపత్రిని పూర్తిస్థాయిలో నిర్మించకుండా మార్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రోడ్డు నుండి ఆసుపత్రి వరకు సరైన రోడ్డు సౌకర్యం లేదని వర్షం వస్తే ద్విచక్ర వాహనం వెళ్లేందుకు కూడా అనుకూలంగా లేదన్నారు. మెయిన్ రోడ్డు నుండి ఆసుపత్రి వరకు సిమెంట్ రోడ్డు వేయించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఏ రాష్ట్రంలో చూసిన జిల్లా కేంద్రాలలోనే ఆసుపత్రులు ఉంటాయని నారాయణపేట జిల్లాలో మాత్రం ఇందుకు వ్యతిరేకంగా ఆసుపత్రిని ఏర్పాటు పాలకులు చేశారని ఆయన అన్నారు. వెంటనే ఆసుపత్రిని యధా స్థానానికి తీసుకురావాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రిని పేద ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు సాయిబన్న,నందు నామాజీ, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, వెంకట్ రాములు తో పాటు తదితరులు ఉన్నారు.

# పోషణ తో కూడిన విద్యను అందించడమే ముఖ్య ఉద్దేశం

## -అమ్మ మాట... అంగన్వాడి బాట...
## -జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్






ధర్మపురి జూన్ 11(వుదయం విలేకరి):పోషణ తో కూడిన విద్యను అందించడమే ఉద్దేశ్యంమని,అమ్మ మాట... అంగన్వాడి బాటఅని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం మండలం లోని దొంతపూర్ గ్రామంలో మహిళా అబివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట... అంగన్వాడి బాట...కార్యక్రమన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట... అంగన్వాడి బాట... కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రవైట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొం దించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్స హించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు ఆట వస్తువులు ఫర్నిచరు మ్యాట్లు ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అంద జేయడం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు త్రాగు నీరు, మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత అంగన్వాడి బడి తర్వాతి ఒడిగా ఉంటుందన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని,ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగన్వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు.అంగన్వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను జిల్లా కలెక్టర్ ప్రారంభించి గంట కొట్టారు. ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూధన్, జిల్లా సంక్షేమ అధికారి డా బోనగిరి నరేష్,సిడిపిఓ వాణిశ్రీ,సూపర్వైజర్లు పవిత్ర, లత ,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, తల్లిదండ్రులు, పిల్లలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో వటసావిత్రి వ్రతం

ఆదిలాబాద్,జూన్ 11(ప్రుదయం ప్రతినిధి): సౌభాగ్యం కోసం మహిళలు వట సావిత్రి వ్రతాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పురాతనమైన శ్రీ గోపాలకృష్ణ మఠంలోని మర్రిచెట్ల వద్ద తెల్లవారుజాము నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వటసావిత్రి వ్రతమహాత్యాన్ని వివరించారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా కలకాలం సిరి సంపదలు, పాడి పంటలు వృద్ధి చెందుతాయని మహిళలు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఆపాలి

బోథ్,జూన్ 11(ప్రుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ లో కుట్రపూరితంగా జరుగుతున్న జర్నలిస్టుల అరెస్ట్ లను ప్రభుత్వం వెంటనే ఆపాలని బోథ్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ సూది నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస రావుని ఏపీ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. దీన్ని పత్రికా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షలను జర్నలిస్టుల మీద రుద్ది ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య

సిడిపిఓ రాధికా రెడ్డి






జయశంకర్ భూపాలపల్లి జూన్ 11(వుదయం ప్రతినిధి) ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాధ:మిక విద్య అందించడం జరుగుతుందని మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి అన్నారు బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని మహాదేవపూర్ లోని 5వసెంటర్ లో అన్నారం 1,2,3 సెంటర్ లలో ఎల్కేశ్వరం, మేడిగడ్డ,అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక అంగన్వాడి బడిబాట కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ రాధికా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ ఒడి అంగన్వాడి బడి అనే నూతన కార్యక్రమం చేపడుతుందని అన్నారు దానికి ఒక భాగంగానే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందిస్తూనే పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని అన్నారు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాలలో ఎగ్ బిర్యానీ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆయా కేంద్రాల్లో పాల్గొన్న తల్లులకు అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రాలు ప్రీ స్కూల్ కిట్ వర్క్ బుక్స్ తో సైన్స్ తెలుగు ఇంగ్లీష్ గణితం ఆర్ట్స్ క్రాఫ్ట్ లో భాగంగా నూతన సిలబస్ను బోధించడం జరుగుతుందని అన్నారు విద్యతో పాటు ఆటపాటలు సృజనాత్మక శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా సమగ్రాభివృద్ధి జరుగుతుందని దీంతోపాటు పిల్లల వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యాని అందించడం జరుగుతుందని దీంతో పిల్లల శారీరక మానసిక దృఢత్వం కలిగి విద్యపై దృష్టి సారించేలా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని అన్నారు అనంతరం సెల్ఫీ విత్ మై అంగన్వాడి లో భాగంగా పిల్లలు తల్లులతో ఫోటోలు తీసుకుని బడిబాట ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి టీచర్లు స్వరూప, శ్రీలత, సుశీల, సత్యవాణి, సుజాత, బి.సుశీల,హెల్పర్లు గౌరమ్మ,దేవిక, లక్ష్మీ, వెంకటమ్మ, లక్ష్మి,పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం ఆశ అంగన్వాడి టీచర్ లు ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

– డీఈఓ రమేష్ కుమార్

ఈ విద్యా సంవత్సరం 230 రోజుల పనిదినాలు

ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు అమలు చేయాలి

నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి.




నాగర్ కర్నూల్ జూన్ 11 (వుదయం ప్రతినిధి) నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాం. సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన విద్యా సంవత్సరం2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు డిఈఓ తెలిపారు. ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని, పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, జరిగిన ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని డీఈవో తెలిపారు. నూతన విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాదిలో విద్యార్థులకు మొత్తం 230 పనిదినాలుగా రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేశారని, పని దినాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కొనసాగుతాయని, ఇక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడవనున్నట్లు డిఇఓ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇక పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోగా సిలబస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్‌ను ఫిబ్రవరి 28లోగా పూర్తి చేసి , పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని డిఇఓ రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను రూపొందించి, ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు అమలు చేయాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## సత్తుపల్లి ప్రభుత్వ బాలికల కళాశాలలో అడ్మిషన్ లు ప్రారంభం : ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి




సత్తుపల్లి ఆర్ సి జూన్ 11 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభించామని ప్రిన్సిపల్ బి భాగ్యలక్ష్మి తెలిపారు. పదవ తరగతి పాస్ ఐన విద్యార్థినిలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని , ప్రతి సంవత్సరం స్టేట్ ర్యాంక్స్ మరియు అత్యధిక మర్క్స్ సాదిస్తున్న విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ డా బి. భాగ్యలక్ష్మి మరియు స్టాఫ్ అభినందనలు తెలిపారు . ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆ తరువాత చదివే బిటెక్ కోర్స్ పూర్తిగా ఉచితంగా ఉంటుందని తల్లి దండ్రులకు,విద్యార్థులకు ఇంటింటికి తిరిగి ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ అవగాహనా కల్పించారు. కళాశాలలో ఎం పిసి, బై పిసి, సి ఇసి,హెచ్ ఇ సి,అన్ని గ్రూప్స్ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియాల్లో ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉందని, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,ఉపకార వేతనాలు, ఉచిత హాస్టల్ వసతి, అదునతన లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్, ప్రతిరోజు మెడిటేషన్ , ప్రతినెల పర్సనలిటీ డవలప్మెంట్ క్లాసులు ఉంటాయని, విద్యార్థినిలకు వైద్య పరీక్షలు, మినరల్ వాటర్ సౌకర్యం, ఉచిత ఎం సెట్ కోచింగ్ సౌకర్యాలు ఉంటాయని తెలిపారు . సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలో చేరాలని ప్రిన్సిపాల్ డా బి. భాగ్యలక్ష్మి, స్టాఫ్ కోరారు.

## అంగన్ వాడి బడి గంట మోగింది.!

– అమ్మ మాట అంగన్ వాడి బాట

– తొలి ఒడి అమ్మ ఒడి అంగన్ వాడి బడి



నడికుడ, జూన్ 11(వుదయం ప్రతినిధి) : హన్మకొండ జిల్లా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నడికుడ మండలం నర్సక్క పల్లె గ్రామం బడి గంట మోగింది. అంగన్వాడీ కేంద్రాలలో నర్సరీ, ఎల్ కెజీ, యూకేజీ పిల్లలకు అడ్మిషన్లు ప్రారంభమైనవి అని అధికారులు తెలిపారు. తెలుగు ఇంగ్లీషు పూర్వ గణిత పూర్వపటన సృజనాత్మకత ఆటలు పాటలతో విద్య విధానం బుధవారం రోజున అంగన్వాడి సెంటర్లలో ఫుడ్ మెనూలో ఎగ్ బిర్యానీ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పి సరిత, కోడెపాక సుప్రియ, బి రజిని కుమారి, ఎం లక్ష్మి ఆయాలు రాధ వనజ ముత్యాలు రమ గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం




లక్షెట్టిపేట జూన్ 11 (వుదయం ప్రతినిధి) : మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల లో బుధవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మూడేళ్లు పైబడిన చిన్నారులందరిని తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు. అంగన్వాడీలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, శాంత, ఆయాలు, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

- సంబంధిత శాఖలతో సంక్షేమ పథకాలపై సమీక్ష,
- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సూచనలు,
- వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,



నాగర్ కర్నూల్ జూన్ 11(వుదయం ప్రతినిధి) ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, %ా% జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్య, ఉపాధి, డి ఆర్ డి ఏ, జిల్లా పంచాయతీ రాజ్, అటవీ, ప్లానింగ్, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ శాఖ, జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, విద్యుత్ శాఖ, నాలుగు మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ శాఖ, ఆర్డీవోలు, డిఎస్పీలు, ప్రభుత్వ శాఖల ద్వారా ఎస్సీ వర్గాలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల గురించి సమీక్షించారు. ప్రభుత్వ శాఖలో ఎస్సీ ఎస్టీలకు అమలు చేస్తున్న, అభివృద్ధి అంశాలపై వారిగా అమలు, పనుల పురోగతిని అధికారులు వివరించారు.

ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టవద్దని, ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని, ఎవరికీ అన్యాయం జరగకూడదని ఆదేశించారు. ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, కులాంతర వివాహాలు, అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి.వి.యం.సి)వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్షతను నిరోధించడానికి, వారి హక్కులను రక్షించడానికి జిల్లా లో పకడ్బందీగా సివిల్ రైట్ డేలను పకడ్బందీగా నిర్వర్తించి, చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సమాజంలో వివక్షతను తొలగించడానికి మరియు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సివిల్ రైట్ డే లు దోహదపడతాయని అలాంటి కార్యక్రమాలను జిల్లాలో విరివిగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో విద్యాశాఖను పకడ్బందీగా అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న జిల్లా కలెక్టర్, ను విద్యాశాఖ అధికారిని, అభినందించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు,

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ, %ా%.. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి కమిషన్ చైర్మన్ సభ్యులు సూచించిన సలహాలు సూచనలను స్వీకరించి వారి అభ్యున్నతికి మరింత సమర్థవంతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు లబ్ధి తదితర అంశాల వారిగా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఎస్సీ , ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వంటి వివరాలు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని పాఠశాలల్లో 10వ తరగతి రాష్ట్రస్థాయిలో 13వ స్థానంలో నిలిచిందని, ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను తీసుకున్నారు.

ఈ సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట





మహబూబాబాద్ జిల్లా దోర్నకల్/( వుదయం ప్రతినిధి) దోర్నకల్ మండల పరిధి తోడేళ్లగూడెం నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సూపర్వైజర్ అమ్మన్ రాజా ఆధ్వర్యంలో చిన్నారులు అంగన్‌వాడీ బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో పిల్లలకు ఎగ్ బిర్యానీ,మెనూ మారిందని అన్నారు. ఎనిమిది సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా సమగ్రాభివృద్ధి ఉంటుందని,కావున ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో... అంగన్వాడీ టీచర్ ఎస్ కే సలీమా, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ ముందర బీఆర్ఎస్ నేతల ఆందోళన

ముథోల్,జూన్ 11(వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొంతం దిలీప్ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఖానాపూర్ లో నాయకులు నిరసన చేపట్టారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాలతో ఆందోళన చేపట్టామన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ప్రశ్నించే స్వరాలను అణచివేయడం శోచనీయమన్నారు. ప్రశ్నిస్తే కేసులు నిలదీస్తే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. దిలీప్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి కొండా సురేఖను, ఫైనాన్స్ సెక్రటరీ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, జూన్ 11(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్,ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ డెవలప్మెంట్ మంత్రివర్యులు కొండా సురేఖ ను వారి ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో దేవాదాయ (ఎండోమెంట్) శాఖ లో ఆలయాలు, ధార్మిక సంస్థలు,పరిరక్షణ, అభివృద్ధి, మరియు ప్రజల ఆరోగ్యం కొరకు ఆక్సిజన్ పార్క్(ఎకో పార్క్)ను ఆహ్లాదాన్ని ఇచ్చే అర్బన్ పార్క్ గా త్వరలో అందుబాటులోకి తేవాలని అశ్వారావుపేట ప్రజలకు మరో పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రి కొండా సురేఖ ను, కోరటం జరిగింది అంతరం తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ను వారి ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు, అదేవిధంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఆశ్రమ గిరిజన హైస్కూల్ ( ఏ జి హెచ్ ఎస్ )లను ఇంటర్మీడియట్ (10o2) విద్య కి స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని ఇంటర్మీడియట్ విద్యకు అన్ని భౌతిక, మౌలిక ,సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ నాయక్ అడవత్ కి, వివరించి,అనుమతులు మంజూరు చేయించగలరు అని కోరిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,

## తెలంగాణ ఉద్యమ కుసుమం.. కుసుమ జగదీశ



కొత్తగూడ జూన్ 11(వుదయం ప్రతినిధి ):తెలంగాణ ఉద్యమాల కుసుమం... కుసుమ జగదీశ్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. బుధవారం మండల కేంద్రం లో ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఉధృతమైన పోరాటాలు చేసాడని అన్నారు. కెసిఆర్ నాయకత్వం లో ప్రజాభివృద్ధి లో భాగం అయ్యాడని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడిని కోల్పోవడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు కొత్తగూడ మండలానికి బీ ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ గా ఉన్నపుడు పంచాయితీ రాజ్, గిరిజన శాఖ ద్వారా వందల కోట్ల నిధులు మంజూరు చేయించి గిరిజన గ్రామాలకు అతర్గత బీ టీ రోడ్లు బ్రీడ్జ్, ముపై పడకల హాస్పటల్ మంజూరుకు గాను నిర్మాణాలకు జగదీష్ అన్న నే గత ప్రభుత్వంలో నివేదికలు పంపి మంజూరు చేయించారు పేద గిరిజనేరులపక్షపాతిగా ఉండేవాడని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు బానోత్ సుగునా కిషన్, అజ్మీరా మంగమ్మ రవి, గుగలోత్ సురేశ్ నాయక్, మండల సీనియర్ నాయకులు, వాసం వెంకన్న,కాసార్ల సాంబయ్య, గుంటుక యకయ్యా, యాకూబ్ పాష, ఆవుల రమేష్, దారం వీరాస్వామి, తేజవత్ మురళి నాయక్,పిడబోయిన వీరస్వామి, బొయిని బాస?ర్,బండి శివ యాదవ్, లేంకలపల్లి శ్రీను యాదవ్, బొల్లు శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

# పార్టీలతో సంబంధం లేకుండా

**-అందరికీ పథకాలు అందుతాయి**
**-ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**
**-లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



నాగర్ కర్నూల్ జూన్ 11(వుదయం ప్రతినిధి) ప్రజా ప్రభుత్వంలో ఏ పార్టీ లో ఉన్న, పార్టీ లకి అతీతంగా పేదవారు అయితే చాలు వారికి ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ . కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా నేను కృషి చేస్తానని తెలిపారు. అలాగే నిరుపేదలు ఎవరు ఉన్నా సరే వారు ఏ పార్టీలో కొనసాగుతున్న వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు అధైర్య పడకూడదు అన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీని అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , మాజీ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి :

**బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి పిలుపు**



బెల్లంపల్లి,జూన్11 (వుదయం ప్రతినిధి) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసి కొయ్యల ఏమాజి పిలుపు ఇచ్చారు. బుధవారం కన్నెపల్లి మండలంలోని మాడవెల్లి గ్రామంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన మైధం ఆశన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశం అనేక విజయాలు సాధించిందని అన్నారు. భారతీయులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని తెలిపారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రామగుండం ఎరువులు ఫ్యాక్టరీని 34 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ఎరువుల కొరత లేకుండా చేశారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి అని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భం నుండి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి బిజెపి కార్యకర్తలు 11 మొక్కల చొప్పున నాటాలని అన్నారు. మడవెల్లిలో కొయ్యల ఏమాజి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మైదా%శీ% ఆశన్న, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బేర రామయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రాజయ్య, శనిగరపు శ్రావణ్ కుమార్, అరవింద్, పోషం, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పై చిత్తశుద్ధితో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి




జయశంకర్ భూపాలపల్లి జూన్ 11(వుదయం ప్రతినిధి) విద్యార్థుల ఆరోగ్యంపై చిత్తశుద్ధితో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మహాదేవపూర్ మండల ఇన్చార్జ్ ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల ఆవరణలో జడ్.పి.హెచ్.ఎస్ యుపిఎస్ ఎంపీపీఎస్ పాఠశాలల పారిశుద్ధ కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థి ఆరోగ్యవంతంగా జీవించేటప్పుడు అతని మెదడు చురుకుగా పనిచేసి విద్యలో రాణిస్తారని దీన్ని ఉద్దేశంగా ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు ప్రతి పాఠశాల పరిధిలో చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు ఉపయోగించేటువంటి శౌచాలయం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు అదే క్రమంలో పాఠశాల పారిశుద్ధ కార్మికులకు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ తో పాటు పారిశుద్ధ కార్మికులు లింగాల సురేందర్, దుర్గం స్వప్న, నీరజ, నిట్టూరి పోసు, చిర్ర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మంత్రివర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడం ముస్లిం సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య ముస్లిం ఐక్య సంఘం




మధిర జూన్ 11 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ముస్లింలకు ప్రాతినిధ్యం లేకుండా వదిలేసిన ప్రభుత్వం తీరు ముస్లిం సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంది. ఇది న్యాయం, సమానత్వానికి విరుద్ధంగా జరిగిన ఘటనగా ముస్లిం ఐక్య సంఘం భావిస్తున్నది. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పాలనా భాగస్వామ్యాన్ని గౌరవించకుండా, ఉద్దేశపూర్వకంగా విస్మరించిన విధానం ప్రజాస్వామ్య ఆవిష్కరణలకు విరుద్ధమని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలంగాణ ఉద్యమంలోను, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణంలోను ముస్లింలు చేసిన త్యాగాలను, విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయంలో, కాంగ్రెస్ నాయకత్వం పార్టీ ముస్లింలను మంత్రివర్గం నుండి పూర్తిగా పక్కనపెట్టడం బాధాకరమైన పరిణామం. ఇది కేవలం రాజకీయం మాత్రమే కాదు ఇది ముస్లిం సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య.ముస్లిం ఐక్య సంఘం డిమాండ్లు తక్షణమే అర్హత కలిగిన ముస్లిం నాయకుడికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి.ముస్లిం ఓటర్ల విశ్వాసాన్ని నిలబెట్టేలా, ప్రజాస్వామ్య నైతికతకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలి. రాజకీయ హక్కుల్లో సమానత్వాన్ని పాటించడమే నిజమైన కలిసికట్టుగా పాలించే ప్రభుత్వ లక్షణమని గుర్తించాలి.ముస్లింలు సుదీర్ఘ కాలంగా శాంతియుతంగా, రాజకీయంగా, సామాజికంగా సమాన హక్కుల కోసం పోరాడుతున్నారు. వారి ఆత్మగౌరవాన్ని గౌరవించాలన్నదే మా విజ్ఞప్తి కాదు ప్రభుత్వ బాధ్యత.ప్రభుత్వం ఈ అంశాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకొని సత్వర నిర్ణయం తీసుకోకపోతే, ముస్లిం సమాజం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధంగా ఉంటుందని మేము హెచ్చరిస్తున్నాము.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



ధన్వాడ మండలం జూన్ 11 (వుదయం ప్రతినిధి) కేంద్రంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో అరులైన ప్రతి ఒక్కరికి కల్యాణ లక్ష్మి షాదుముబరక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపించేశారు మరియు ఇందిరమ్మ మంజీర అయినవారికి పత్రాలు అందజేశారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ గవర్నమెంట్ లో పేద ప్రజలకు ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఆమె అన్నారు ప్రతి ఒక్కరు మంజీర అయినవాళ్లు కచ్చితంగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని ఆమె సూయించారు పరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అధికారులు వచ్చి ఇల్లు నిర్మాణం ఏ విధంగా కట్టాలని చూయిస్తారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కుంచపర్తిలో అమ్మ మాట అంగన్వాడి బాట



సత్తుపల్లి/ వేంసూర్ జూన్ 11 (వుదయం ప్రతినిధి) వేంసూర్ మండల పరిధిలోని బీరాపల్లి సెక్టార్ కుంచపర్తి అంగన్వాడి కేంద్రంలో , అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంను శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు ఆహారం, ఆరోగ్యం త్రాగు నీరు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు నివారణ గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేసుకోవడం, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి అంగన్వాడి టీచర్ లు రత్న కుమారి వాణి ఆశా వర్కర్ పుల్లమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఊకల్ లో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం..



రాయపర్తి జూన్ 11(వుదయంప్రతినిధి): మండలం ఊకల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగనవాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపాలని, ఆరు సంవత్సరాల నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాల లో చేర్పించాలి. పిల్లలకు పౌష్టికాహారం తీసుకుని పరిశుభ్రత పాటించాలని విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ, ఆయా, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు




మధిర జూన్ 11(వుదయం ప్రతినిధి) మధిర మండలంలోని బుధవారం నాడు విత్తన దుకాణాల్ని తనిఖీ చేసిన మధిర ఏ డి ఏ శ్రీ విజయ చంద్ర .విత్తన దుకాణాలు సంబంధించి స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్ వాయిస్, జీవోటీలను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలి, తప్పనిసరిగా రైతులందరితో బిల్ బుక్ లో సంతకం తీసుకోవాలి అని చెప్పారు. విత్తనాలు కొన్న రైతులందరూ తప్పనిసరిగా బిల్ తీసుకొని వారి వద్ద సీజన్ ముగిసే వరకు ఉంచుకోవాలని చెప్పారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాల కొనుగోలు చేయాలని, ఎవరైనా లూస్ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం వస్తే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి తెలియజేయమన్నారు. బీటీ త్రీ విత్తనాలు వాడకం నిషేధించడం జరిగింది అటువంటి విత్తనాలు ఎవరైనా వాడుతున్న అమ్ముతున్న అటువంటి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర అగ్రికల్చర్ ఆఫీసర్ సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

# చెన్నూరులో అమ్మ మాట అంగన్వాడి బాట



సత్తుపల్లి/ కల్లూరు జూన్ 11 (వుదయం ప్రతినిధి) కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి సెక్టార్ చెన్నూరు 3 అంగన్వాడి కేంద్రంలో , అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంను అంగన్వాడి టీచర్ ఉదయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఎగ్ బిర్యాని వండి పెట్టారు. అదేవిధంగా ఇంటింటికి తిరిగి తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు ఆహారం, ఆరోగ్యం త్రాగు నీరు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు నివారణ గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేసుకోవడం, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ లుగ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బడిబాట



దమ్మపేట, జూన్11 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట అనే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య కొరకు నూతన విద్యార్థుల నమోదు ప్రక్రియను గూర్చి మరియు పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దమ్మపేట పరిధిలో బడి బాట కార్యక్రమమును మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి హేమ సత్యా, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ పరిధిలోని సూపర్వైజర్లు మరియు అంగన్వాడి కార్యకర్తలు, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు, ఈ బడి బాట కార్యక్రమం బుధవారం రోజు జమీందార్ బంజర, బంజర కాలనీ, పార్కలగండి కేంద్రాలలో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమాలలో సీడీపిఓ ,సూపర్వైజర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-కనీస వేతనం 18000 చెల్లించాలి**
**-అదనపు వంటకు అదనపు బిల్లులు చెల్లించాలి**
**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య**



నాగర్ కర్నూల్ జూన్ 11 (వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం పథకం సిఐటియు కింద పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని కనీస వేతనం 18000 అమలు చేయాలని అదనపు వంటకు అదనపు బిల్లులు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలీచాలని 3000 రూపాయల వేతనంతో పనిచేస్తూ మధ్యాహ్న భోజన పిల్లలకు మంచి ఆహారం అందిస్తూ అప్పుల పాలై కుటుంబాల అగమ్య గోచరంగా తయారయ్యాయని ఆయన అన్నారు కేవలం పది రూపాయల రోజువారి బడ్జెట్తో ఒక పిల్లవానికి ఏ విధంగా పౌష్టికాహారం అందిస్తారని ఆయన ప్రశ్నించారు. పెరిగిన ధరలతో పోలిస్తే మార్కెట్లో 100 రూపాయలు ఉన్న భోజనం కేవలం 6 నుంచి పది రూపాయల బడ్జెట్ తో సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు. అందులో భాగంగా రాగిసంకటి పేరుతో అదనపు వంట చేయాలని నిబంధన పెడుతున్న అధికారులు ప్రభుత్వం మరి అదనపు పనికి అదనపు డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకే యూనిఫామ్ అమలు చేయాలని కనీస వేతనం 18000 చెల్లించాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన రేవంత్ రెడ్డి హామీ వెంటనే నిలుపుకోవాలని గ్యాస్ సబ్సిడీ మీద అందించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాబా రామకృష్ణమ్మ భాగ్యమ్మ కృష్ణమ్మ వెంకటమ్మ అలివేల పార్వతమ్మ ఖాజాబీ రేణుక తదితరులు పాల్గొన్నారు

# మంత్రిని సన్మానించిన కాకర్ల

**-డాక్టరేట్ పొందిన కాకర్లను అభినందించిన మంత్రి**



నారాయణపేట టౌన్ జూన్11(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రివర్యులు అయినా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని డాక్టర్ కాకర్ల భీమయ్య మంత్రి నివాసంలో బుధవారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పదవి చేపట్టిన శుభ సందర్భంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మక్తల్ లో మంత్రి నివాసానికి వెళ్లి వారు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి మంత్రి పదవిలో ఉన్నంత కాలం అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, కార్తీక్, పళ్ళ గోపాలకృష్ణ, జంగిటి మల్లేష్, పోలేమోని కృష్ణ, అప్పిరెడ్డిపల్లి రాము, గోకుల రాజు,కాకర్ల భీమయ్య లతోపాటు తదితరులు తెలిపారు. డాక్టరేట్ కాకర్లను అభినందించిన మంత్రి. సమాజ సేవకు అంకితమైన కాకర్ల భీమయ్యకు డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషకర విషయం అని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మక్తల్ లోని ఆయన నివాసంలో సన్మానించేందుకు వెళ్లిన వారిని ఆయన పలకరించి డాక్టరేట్ పొందిన కాకర్ల భీమయ్యను ప్రత్యేకంగా పిలిపించి శాలువాతో సన్మానించారు. ఇలాంటి సామాజిక సేవలు మరెన్నో చేసి మరిన్ని అవార్డులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# బాధితులకు ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా అందుబాటులో ఉంటా

**పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 11(వుదయం ప్రతినిధి) మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి లో గల్లంతై మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండలంలో పర్యటించిన ఆయన అంబటిపల్లి గ్రామంలో మేడిగడ్డ ఘటన బాధిత కుటుంబాలను పరామర్శించారు మేడిగడ్డ బ్యారేజ్ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం మరియు తన వ్యక్తిగతంగా అందుబాటులో ఉంటాను అని అన్నారు బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటాం అని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు గోపాలరావు, పత్తి మల్లేష్, తో పాటు బాధిత కుటుంబ సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట



బెల్లంపల్లి, జూన్11 (వుదయం ప్రతినిధి) అంగన్వాడీ బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాట అని మాదారం అంగన్వాడీ సెంటర్ త్రి టీచర్ కుశ్నపల్లి మీనా అన్నారు. బుధవారం తాండూర్ మండలంలోని మాదారం టౌన్షిప్ పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ రమాదేవి ఆదేశానుసారం టీచర్ మీనా ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని అన్నారు. అలాగే ఈరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీనా ,తల్లులు, కిషోర బాలికలు,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభించిన పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు



పరకాల జూన్ 11 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం,నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో నాగారం అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమం లో యంపీడీఓ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడీ సెంటర్ తనఖీ కి వెళ్ళగా అక్కడ ఒక పాప మాకు రోజూ పప్పుచారుతో తినబుద్ధి కావడం లేదని చెప్పగా పేద పిల్లల కోరిక మేరకు రాష్ట్రం లోని అన్ని అంగన్వాడీ సెంటర్ లలో వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.అనంతరం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నాగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటి సర్వే నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్వాడికి రావాల్సిందిగా అంగన్వాడీ ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా మార్చి అందిస్తున్నటువంటి సేవలు గురించి మహిళా సంఘం సభ్యులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ నుండి ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణీ బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న భోజనంలో ఇకనుండి వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ అందించాలని ప్రభుత్వాన్ని నిర్ణయించింద ఈరోజు నాగారం సెక్టార్ నాగారం గ్రామంలో పరకాల ఎంపీడీవో ఆంజనేయులు సమక్షంలో గర్భిణీ బాలింతలకు పిల్లలకు ఎగ్ బిర్యానీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి, ఐకెపిసిసి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, రమాదేవి ,కవిత ,శ్రీలత ,లక్ష్మి ,రజిత, వివో ఏ విజయ, శారద అంగన్వాడి హెల్పర్స్ మరియు మహిళా మండలి సభ్యులు, కమిటీ సభ్యులు 50 మంది హాజరు కావడం జరిగింది.

## మగ్గిడి ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




ధర్మపురి జూన్ 11(వుదయం విలేఖరి): ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం గంటల ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ప ద్మ ఒక ప్రకటనలో తెలిపారు. టీజీటి తెలుగు 1 కొరకు సంబధిత సబ్జెక్ట్ లో టీపిటి తో పాటు టెట్ పాస్ కావలెను. పిజిటి గణితం (2), పిజిటి భౌతిక శాస్త్రం (1),పిజిటి జీవశాస్త్రం (1), పిజిటి ఇంగ్లీష్ (1), పిజిటి పొలిటికల్ సైన్స్ (1) పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ తో పాటు బి. ఎడ్ పూర్తి చేసిన వారు దరఖాస్తులు ఈ నెల 14వ తేదీ లోపు మగ్గిడి ఆదర్శ పాఠశాలలో సమర్పించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి జూన్ 11(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో మహాదేవపూర్ జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకోవడం జరిగింది ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్.కె నజీరుద్దీన్ (నిన్ను భాయ్) నేటి ధాత్రి,నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడిగా మీర్జా ముబీన్ ఆహేమ్మద్ బేగ్,(వు దయం) ప్రధాన కార్యదర్శిగా తూటిచర్ల దుర్గయ్య,(మనతెలంగాణ) కోశాధికారిగా ఐతరాజిరెడ్డి,(జనం సాక్షి) సంయుక్త కార్యదర్శిగా చిర్లవంచ రమేష్ చారి,(నమస్తే తెలంగాణ) కార్యవర్గ సభ్యులుగా సాకేత్, (ఏబీఎన్) సాటేపురి అనిల్ (విజయ క్రాంతి) ప్రెస్ క్లబ్ బాధ్యులుగా రేగుల భాస్కర్ (6టీవి)ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది అనంతరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు మినుభాయ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన తోటి జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని, జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ కార్డు సమస్యలు,ఇంటి స్థలాల సమస్యలు,పరిష్కరించే దిశగా పనిచేస్తానని, జర్నలిస్టు మిత్రులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సయ్యద్ జమీల్, సయ్యద్ షఫీ, తోపాటు జర్నలిస్టు లు పాల్గొన్నారు

## మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 11(వుదయం ప్రతినిధి) మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు బుధవారం చిట్యాల మండలంలో మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, మీ సేవా కేంద్రాల అందించే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలున్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాలు ప్రధాన విధి అని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాలకు సేవల కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర మండలజూన్ 11(వుదయం విలేఖరి) కేంద్రంలోని బుధవారం అర్హులైన ప్రతి ఒక్కరికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డ కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు మరియు మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరన వారికి పత్రాలు అందజేశారు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో రూపకంగా ఉచిత పథకాలు పొందుతున్నారని ఆయన అన్నారు మరియు రాబోయే కాలంలో మరిన్ని పథకాలు పేదవారికి అందేలా చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులుకాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తుమ్మెనాల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి10 వేల రూ విరాళం



ధర్మపురి జూన్11(వుదయం విలేకరి): మండలంలోని తుమ్మెనాల గ్రామానికి చెందిన చిటనోజు సందీప్,సాగరిక దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై తమ వంతుగా 10వేల రూపాయ లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్టనోజు సందీప్ సాగరికల మాదిరిగా గ్రామస్తులు ముందుకు వచ్చి పాఠశాల మౌలిక వసతులు మరింత పెంచి ప్రభుత్వ పాఠశాల బలవపేతానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. సందీప్ సాగరిక దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ,కిరణ్,పంచాయతీ కార్యదర్శి నరేష్,గ్రామ ప్రజా ప్రతినిధులు,నాయకులు ఆకుబత్తిని తిరుపతి,ముత్తినేని మల్లేష్,అప్పాల మల్లేష్,బత్తిని రాజన్న,వెలుముల మల్లేష్,పులి చంద్రయ్య,యాదగిరి గంగమల్లు, ముత్తినేని రాజశేఖర్,చలపతి, సీఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జూన్ 11(వుదయం ప్రతినిధి) ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురి కి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని జిల్లా కలెక్టర్ కలిశారు ఈ సందర్భంగా మంత్రికి కలెక్టర్ పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలు సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రితో జిల్లా కలెక్టర్ చర్చించారు

## భూ సమస్యల శాశ్వత పరిష్కార లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులు : తాసిల్దార్ వాజిద్ అలీ




కోదాడ రూరల్ జూన్ 11(వుదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యల శాశ్విత పరిష్కారం అవుతాయని కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరావు లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తోగర్రాయి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాజీద్ అలీ మాట్లాడారు భూభారతి చట్టంలో ప్రభుత్వం అనేక వెసులుబాటు కల్పించిందని అన్నారు. భూమి సమస్యలు ఆర్డిఓ, తాసిల్దార్ సమక్షంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతుల సమస్యలను దరఖాస్తుల రూపంలో గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు ఇచ్చిన తర్వాత రిసిప్ట్ తీసుకోవాల్సిందిగా కోరారు. రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజేష్ , జగదీష్ ,సీనియర్ అటెండర్ శశిధర్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేనేపల్లి నరసింహారావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన వెంకయ్య, వసంతరావు ,పిఎసిఎస్ డైరెక్టర్ గుండపునేని ప్రభాకర్ రావు, మాజీ డైరెక్టర్ గాయం శ్రీనివాస్ రెడ్డి, ఎం ఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము డీలర్ నాగేశ్వరరావు గ్రామ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డిడిఎన్ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీకాంత స్వామి



జన్నారం, జూన్ 11(వుదయం విలేకరి) ధూప దీప నైవేద్యం రాష్ట్ర అధ్యక్షునిగా జన్నారం మండలానికి చెందిన శ్రీకాంత్ స్వామి నియమింపబడ్డారు.బుధవారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిడిఎన్ కమిటీ సమావేశాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించారు.డిడిఎన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆయనను ఎన్నుకోవడం జరిగింది.అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ అధ్యక్షునిగా సంగనబట్ల నరహరి శర్మ నియమింపబడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి జిల్లా మండల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని,అలాగే అర్చకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కోటి జలంధర్, పలువురు అర్చకులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు

### నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ






మెట్ పల్లి జూన్ 11 (వుదయం విలేఖరి) అపరిష్కృతంగా మిగిలిపోయిన విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని అందుకు విద్యుత్ అధికారులు సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్-2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పిలుపునిచ్చారు బుధవారం మెట్ పల్లి లో విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక లోకల్ కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు వినియోగారుల సమస్యను లోతుగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని ఉపేక్షిస్తే అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై కఠినమైన చర్యలుంటాయన్నారు వినియోగదారుల పట్ల జవాబుదారీ తనంతో ఉండాలని అన్ని విద్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని ఇంజనీర్లు సిబ్బంది చరవాణి నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు రైతులు వినియోగారులు విద్యుత్ ఆదా కొరకు తమ వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు లోకల్ కోర్టు లో ఒక్క పిర్యాదు కూడా నమోదు కాలేదని భవిష్యత్తులో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టు ల గురించి వినియోగదారుల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ మెంబర్ ఫైనాన్స్ కిషన్ జగిత్యాల ఎస్ఈ షాలియా నాయక్ మెట్ పల్లి డిఈ గంగారాం ఏడీఈ లు మనోహర్ రఘుపతి ఏఈలు రవి ప్రదీప్ శివకుమార్ శ్రీనివాస్ అజయ్ మెట్ పల్లి సబ్ డివిజన్ లోని మూడు సెక్షన్ల వినియోగదారులు రైతులు హాజరైనారు

## అభయారణ్య ఆంక్షలు ఎత్తివేత పోరాట నూతన కమిటీ ఎన్నిక



జన్నారం, జూన్ 11(వుదయం విలేకరి) కవ్వాల్ పులుల అభయారణ్య ఆంక్షలు ఎత్తివేత పోరాట నూతన కమిటీ ని బుధవారం రోజున ఎన్నుకున్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల, కుల సంఘాల సామాజిక కార్యకర్తలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కమిటీ కన్వీనర్ గా శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్లుగా జాడి గంగాధర్, కాసెట్టి లక్ష్మణ్ , గూడ అశోక్, మామిడి విజయ్, అయిలవేణి రవి, శ్రీరాముల భూమాచారి, అడ్డగూరి భూమన్న , ముజఫర్ అలీ ఖాన్, బద్రీనాథ్ నాయక్ , రాజారామ్ రెడ్డి, బొంతలు మల్లేష్ యాదవ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ ఏర్పాటుతో విధించిన ఆంక్షల వలన అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని, చెక్ పోస్టుల వద్ద అక్రమంగా ఈకో టాక్స్ వసూలు చేయడం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని భారీ వాహనాల రాకపోకలను నిలిపివేయడంతో వాహనదారులే కాకుండా వ్యాపారస్తులు కూడా తీవ్రంగా దెబ్బతినడం,మండలంలోని పశువులు గొర్రెల యజమానులు అడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వీటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ ఆంక్షల వలన ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి మండలంలోని అన్ని గ్రామాలలో పోరాట చైతన్య యాత్రను నిర్వహించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి ఆర్ సి జూన్ 11 (వుదయం ప్రతినిధి ) వేంసూర్ మండల పరిధిలోని లింగపాలెం గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ 9 మంది లబ్ధిదారులకు కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వేంసూరు తాసిల్దార్ మాణిక్ రావు , ఎంపీడీఓ రాజారామ్ ప్రభుత్వం అధికారులు,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, సీనియర్ నాయకులు జెల్లి జగన్మోహన్ రావు, ఎర్రా సత్యం, వేంసూరు మాజీ సర్పంచ్ ఫైజుద్దీన్, వేంసూరు మండలం, లింగపాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా



మెట్ పల్లి జూన్ 11 (వుదయం విలేఖరి) నూతనంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ఈ సందర్భంగా ఖుతుబోద్దీన్ పాషా మాట్లాడుతూ ప్రజల కొరకు అ హర్నిశలు పని చేస్తున్నటువంటి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జగిత్యాల జిల్లాకు మంత్రి పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి రావడానికి కృషి చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లకు ఖుతుబోద్దిన్ పాషా ధన్యవాదాలు తెలిపారు

# పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక శిక్షణ



జూన్ 11 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో బుధవారం రోజు న స్వచ్ఛ మిత్ర లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఎంఈఓ కె,లక్ష్మి , ప్రారంభించడం జరిగింది దమ్మపేట మండలం పట్వారి గూడెం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ మిత్ర లకు పాఠశాల కు సంబంధించిన పారిశుధ్య పనులు పాఠశాల పరిశుభ్రతపై వారికి ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడం జరిగింది. స్కూల్ పరిసరాల ఎలా పరిశుభ్రంగా ఉంచాలి, మరుగుదొడ్ల పరిశుభ్రత పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. గురువారం నుంచి పాఠశాల పున: ప్రారంభం అవుతున్న తరుణంలో పాఠశాలలో పనిచేస్తున్న స్వచ్ఛ మిత్ర లకు విద్యార్థుల పట్ల ఎలా ఉండాలి,పాఠశాల ఆవరణ మధ్యాహ్న భోజనం తర్వాత ఎలా శుభ్రంగా ఉంచాలి అనే అంశాల పైన స్వచ్ఛ మిత్రలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్వారి గూడెం డాక్టర్ డి. దివాకర్ స్వచ్ఛమిత్ర లకు శుభ్రత మీద కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది.పరిశుభ్రతకు వాడే పరికరాలు, రసాయనాలు చాలా జాగ్రత్తగా వాడుకోవాలని తెలియచేసారు. ఈరోజు కార్యక్రమంలో మండల , మెచ్చా వెంకటేశ్వరావు, ఎంఆర్పి,రవి, శ్రీలత, స్వచ్ఛ మిత్ర లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల పెరుగుదల లక్ష్యం



కొత్తగూడ జూన్ 11(వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలంగాణ సాంస్కృతిక సారధి మేరుగు రవీందర్ పేర్కొన్నారు.. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కొత్తగూడ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం పై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు అవగాహన కల్పించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు... భోజన సదుపాయంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అన్నింటా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండటంవల్ల నాణ్యమైన విద్యాబోధన అందుకోవచ్చని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానాలతోపాటు క్రీడా వస్తువులు, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం ఉంటుందని అన్నారు. కాబట్టి విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.... ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, దర్శనం యుగేందర్, యాదయ్య, ఐలేష్ కుమార్, పరమేష్, నరేష్, కీర్తి, రాజ్యలక్ష్మి, రోజా తదితరులు పాల్గొన్నారు...

# రైతు నీటిగోస తీర్చిన మహానేతపై విచారణలా

**-రాజకీయ కక్ష సాధింపు, వేధింపుల కోసమే కమిషన్ విచారణ.**
**-కెసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్ కు కాలం చెల్లింది.**
**-బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



నర్సంపేట జూన్ 11 (వుదయం ప్రతినిధి) నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ నీటి కరువును తీర్చి జీవధార కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసీఆర్ ని విచారణకు పిలవటం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజని కాళేశ్వరం తో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్ పై విచారణ చేపట్టడం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు వైఖరి స్పష్టంగా కనబడుతుందని అన్నారు. కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందుతుందని తెలంగాణను పచ్చని మాగాణంగా మార్చిన భగీరథుడని దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను నిలిపింది కేసీఆర్ అని వారి పేరును మసకబార్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడని అది కుదరదని ఆయన తెలుసుకుంటే మంచిదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు వేధింపులు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడని తెలంగాణ ఉద్యమాన్ని, తర్వాత ప్రభుత్వాన్ని గొప్పగా నడిపిన వ్యక్తి కేసీఆర్. స్వరాష్ట్ర సాధన, సాధించిన తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన నేత, 60 ఏళ్లలో తెలంగాణను అరిగోసలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బతుకు మార్చిన కేసీఆర్ పై విచారణ కు పిలవడం అంటే ఇది నిజంగా హేయమైన చర్య ముమ్మాటికి కాళేశ్వరం తెలంగాణ జీవధారనే యావత్ తెలంగాణ సమాజం, రైతన్నలు నేడు కేసీఆర్కి మద్దతుగా నిలుస్తున్నారని తెలంగాణ దిశా దశను మార్చిన కేసీఆర్ ని, వారి స్థాయిని తగ్గించే కుట్ర జరుగుతుంది. మీరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయి మరింత పెరుగుతుంది తప్ప తగ్గదుగాక తగ్గదు. కమిషన్ ముందు వాస్తవాలను కేసీఆర్ హరీష్ రావు స్పష్టంగా తెలియజేశారు. రేవంత్ సర్కార్కు కాలం చెల్లింది. ఆరు గ్యారంటీ లు అమలు చేయకుండా కక్షసాదింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. ప్రజాక్షేత్రంలో రేవంత్ కు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# రాయపట్నం లో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు



మధిర జూన్ 11 (వుదయం ప్రతినిధి) రాయపట్నం గ్రామంలో రెండు రోజుల నుండి ఎస్సీ కాలనీలోని అధిక లోడు కారణంగా విద్యుత్ సరఫరా లో పలుమార్లు అంతరాయం ఏర్పడుతుందని గ్రామ ప్రజలు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మధిర ఏఈ సగ్గుర్తి అనిల్ దృష్టికి లైన్ ఇన్స్పెక్టర్ మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బుధవారం నాడు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. రాయపట్నం గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం పట్ల విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర అసిస్టెంట్ లైన్మాన్ అంకె రాజు, గట్టిగుండె బన్ను, కోట రవిచంద్ర భూపాల్ , కటారపు సుభాష్ చంద్రబోస్, నంద్రు పుల్లయ్య, నంద్రు యెహోషువ, మాగంటి జంపయ్య తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట- అంగన్వాడి బాటజి



మెట్ పల్లి జూన్ 11 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామంలో అంగన్వాడి బడి ఆధ్వర్యంలో అమ్మ మాట... అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా సంఘం సభ్యులు సిఏలు ఐకెపి సూపర్వైజర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ వేంపేట్ గ్రామంలో ర్యాలీ తీశారు మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను గుర్తించి వారి ఇంటి వద్దకు వెళ్లి పుష్పగుచ్చాన్ని అందించి అంగన్వాడికి రావాలని కోరారు

# "అమ్మ మాట- అంగన్వాడి బాట"



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 11 ,(వుదయం ప్రతినిధి): బుధవారం రోజు నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి సెంటర్లలో "అమ్మమాట అంగన్వాడి మాట" ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో భాగంగా మూడు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలలో నూతన అడ్మిషన్ చేయనైనది. అదేవిధంగా ప్రీ స్కూల్ పిల్లలు, గర్భిణి, బాలింతలకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన "ఎగ్ బిర్యాని" వండి తల్లులకి పిల్లలకి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ పద్మ , జ్యోతి, అంగన్వాడి ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ సీఐ సుధాకర్



జగిత్యాల జూన్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన సుధాకర్ బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వక కలిసి పూల మొక్కను అందజేశారు

# సిసి రోడ్డు పనుల పరిశీలన...

**అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**



మెట్ పల్లి జూన్ 11 (వుదయం విలేఖరి) జిల్లా అడిషనల్ కలెక్టర్ అండ్ మెట్పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత మెట్పల్లి మున్సిపాలిటీలోని 8వ వార్డు 19 వార్డులో చేపడుతున్న డెవలప్మెంట్ వర్క్ సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ నాగేశ్వరరావు ఏఈ తిరుపతి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ మోజీబ్ శేఖర్ సృజన్ కాంట్రాక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ చర్యలకు పాల్పడితే ఊరుకోం.

**ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అడ్డ దారిలో విద్యార్థులను దోచుకుంటే ఊరుకోం...**



మెట్ పల్లి జూన్ 11 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో నూతన విద్య సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంగా బుధవారం ఎన్ ఎస్ యు ఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్కూలు కాలేజీలు అక్రమంగా ఫీజులు బుక్స్ యూనిఫామ్ అక్రమ చర్యలకు పాల్పడితే ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అడ్డు దారిలో విద్యార్థులను దోచుకుంటే సహించేది లేదని ఎన్ ఎస్ యు ఐ నాయకులు తెలిపారు ఈకార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మెట్ పల్లి పట్టణ ఉపాధ్యక్షులు సమీర్ సర్కార్ మండల అధ్యక్షులు అల్గోటు సాయికుమార్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకీ హేమంత్ వర్ధన్ నవీన్ తదితరులు పాల్గొనారు

# నూతన తరగతి గదుల ప్రారంభం.

**శ్రీ సరస్వతి శిశు మందిర్ మరింత అభివృద్ధి చెందాలి.**

విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం.



కోరుట్ల జూన్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శిశు మందిర్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రీ యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ వేముల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన భక్తగా వచ్చిన ల లింగం సుధాకర్ రెడ్డి ఆదర్శ ఆటో మెటీరియల్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్యనారాయణ గౌడ్ లు విచ్చేశారు అనంతరం లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి విలీనం చేసి విద్యాబోధన జరుగుతుందని ఇలాంటి శిశు మందిరం పాఠశాలలను ఎక్కడ ఉన్న సమాజంలో అందరూ ఆదరించాలని వాటి అభివృద్ధికి అందరూ పాలుపంచుకోవాలని కోరారు అనంతరం బూరుగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాలలో చదివానని పూర్వ విద్యార్థిగా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి భవన నిర్మాణం కొరకు పది లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగిందన్నారు అనంతరం శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటన కార్యదర్శి పతాకమూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఇట్టి శిశు మందిరం పాఠశాల దినదినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థులు సమాజంలో ఎంతోమంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలని పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రేయోభిలాషులు నూతన భవన నిర్మాణం కొరకు కొత్త సురేష్ లక్ష రూపాయలు వన తడప్పుల రవికుమార్, లక్ష రూపాయలు బండారి రాజేశ్వర్ లక్ష రూపాయలు రేగుంట రాజేంద్రప్రసాద్ లక్ష రూపాయలు ఇందూరి సత్యం 50 వేల రూపాయలు తమ వంతు నూతన భవ నిర్మాణం కోసం ఆర్థిక విరాళాలు అందించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్ పూర్వ ప్రధాన ఆచార్యులు బండారి కమలాకర్ పాఠశాల ప్రధాని సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్ వల్ల కుండ రాజగంగారాం చేట్పల్లి శంకర్ వనపర్తి చంద్రమోహన్ ఎలిమెల్ల మనోజ్ కుమార్ అంద శివప్రసాద్ నీలి శ్రీనివాస్ ముదిగొండ రాజేశం భీమనాతి రాజ్యాగంగారాం పిస్కా రమేష్ కొండబత్తిని అమర్నాథ్ కొత్త సందీప్ తాటికొండ విశాల్ పుర ప్రముఖులు పూర్వ ఆచార్యులు విద్యార్థులు పోషకులు ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్ ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల పారిశుద్ధ్య సహాయకులకు శిక్షణ



కోరుట్ల జూన్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కోరుట్ల మండల స్థాయి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత ఉన్నత మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులకు పాఠశాల పారిశుద్ధ్య సహాయకులకు (స్కావెంజర్) నాకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గంగుల నరేశం పాల్గొని మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలను బాల బాలికల మూత్రశాలలు తరగతి గదులు చెట్లు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్లమయ్యగుట్ట ప్రైమరీ స్కూల్స్ సెంటర్ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కావున నీటినిలువలు పాఠశాల ఆవరణంలో ఉండకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి ఆనందరావు ఏ శ్రీనివాస్ నల్ల భూమయ్య సిహెచ్ కృష్ణమోహన్ రావు సీఆర్పీలు పి గంగాధర్ జ్యోతి ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభం

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో 6 లక్షల నిధులతో నిర్మించిన గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేపట్టారని గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందన్నారు రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలని చలిగల్ వ్యవసాయ మార్కెట్ లో 2 కోట్ల తో సిసి రోడ్ ధాన్యం ఆరబోతకు ఫ్లోర్ పనులు పూర్తయ్యాయన్నారు 18 కోట్ల తో జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు అయినదని జగిత్యాల జిల్లా లో జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు ప్రతి గ్రామానికి 20 నుండి 50 లక్షల వరకు ఈజీఎస్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు హస్నాబాద్ గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయటం జరిగిందని కొందరికి డబ్బులు కూడా అకౌంట్ లో జమ అయ్యాయన్నారు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి పని చేసి మరిన్ని నిధులు తెచ్చి కుల సంఘాల అభివృద్ధికి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి డిఈ మిలింద్ ఏఈ విజయ్ కార్యదర్శి ప్రమోద్ మాజీ ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటరాజం నాయకులు సుగుణాకర్ రావు భీమారావు దూడ వెంకటేష్ వావిలాల నవీన్ ధర్మరాజు సుదర్శన్ పూర్ణచందర్ రావు రాజశేఖర్ విగ్నేష్ గౌడ సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యానికి అల్లనేరేడు పండులో ఔషధ గుణాలు,



పెద్దపల్లి జిల్లా: జూన్, 11, (వుదయం) ప్రతినిధి:వేసవి కాలంలో పల్లెల పక్కన, అడవుల్లో అందుబాటులో ఉండే అల్లనేరేడు పండు ఎన్నో ఔషధ గుణాలతో నిండి ఉంటుంది. చిన్నగా, ఎర్రటి లేదా నలుపు రంగులో కనిపించే ఈ పండు మధురతను, ఆమ్లత్వాన్ని కలిగి ఉండి, శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది. అల్లనేరేడు పండులో విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విషపదార్థాలను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇందులో ఉండే ఖనిజాలు, ముఖ్యంగా కాల్షియం మరియు పొటాషియం, ఎముకల ఆరోగ్యాన్ని బలపరుస్తాయి. అలాగే, ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం సమస్యను నివారిస్తుంది.వేసవి కాలంలో ఎక్కువగా తాగే రసాలు దాహాన్ని తీర్చడం కోసం ఉపయోగపడతాయి. అల్లనేరేడు పండు కూడా ఆ విధంగా శరీరాన్ని చల్లబరచి, వేసవి వేడిని తగ్గిస్తుంది. రోగాలు వచ్చినప్పుడు ఈ పండు ఉపయోగించడం వలన శరీరంలో వేడి తగ్గి, శక్తి పునరుద్ధరించబడుతుందిప్రత్యేకంగా, చర్మ సమస్యలు, పొడి దగ్గు, విరేచన సమస్యల నివారణకు ఈ పండు సహాయకారిగా ఉంటుంది. కొన్ని గ్రామాల్లో స్థానిక వైద్యులు దీన్ని ఔషధంగా ఉపయోగిస్తారు. అల్లనేరేడు పండు వినియోగాన్ని మరింత ప్రోత్సహించడానికి రైతులు మరియు ఆరోగ్య నిపుణులు ముందుకు రావాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విధంగా అల్లనేరేడు పండు, ప్రకృతితో మిళితమై మన ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఔషధ రూపంలో ప్రసిద్ధి పొందింది.




# బిజినెస్



# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..

బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5%+% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి



పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు.

చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి , ETFల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు.

మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది. ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్



కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, Z900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, Z900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు.

అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు. కవాసకి నింజా 500: జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451cc, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 hp, 43.6 Nm టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది. కవాసకి Z900: కవాసకి ప్రస్తుతం Z900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948%cc, లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 hp, 98.6 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కవాసకి నింజా 650: కవాసకి నింజా 650 బైక్ 649cc, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68 hp పవర్, 64 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది. కవాసకి వెర్సిస్ 650: జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649cc, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68 hp, 61 Nm టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్). కవాసకి ఎలిమినేటర్: కవాసకి ఎలిమినేటర్ 451cc, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

# ఆపిల్‌ను వాయించేస్తున్న యూఎస్, చైనా



ఇటీవల, ఖతార్‌లో ప్రసంగిస్తూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంలో ఐఫోన్‌లను తయారు చేయకూడదని అన్నారు. దీని కోసం, అమెరికాలో అమ్మే ఐఫోన్‌లను భారతదేశంలో తయారు చేయకూడదని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు వార్నింగ్ ఇచ్చాడు. అయినప్పటికీ భారతదేశంలో ఆపిల్ ఐఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీ ఫాక్స్‌కాన్ పెట్టుబడులు పెడుతోంది. ఇటీవల, భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తిని పెంచడానికి ఫాక్స్‌కాన్ 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై మళ్లీ అక్కసు వెళ్లగక్కారు. భారత్‌తో పాటు ఇతర దేశాల్లో ఐఫోన్లు తయారు చేస్తే 25 శాతం సుంకాలు విధిస్తామని యాపిల్ సంస్థను హెచ్చరించారు. తన మాట వినకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని యాపిల్ సంస్థకు హుకుం జారీ చేశారు. అయినప్పటికీ భారతదేశంలో ఆపిల్ ఐఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీ ఫాక్స్‌కాన్ పెట్టుబడులు పెడుతోంది. ఇటీవల, భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తిని పెంచడానికి ఫాక్స్‌కాన్ 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ వెల్లడించింది. ఆ తర్వాత భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తిని నిలిపివేస్తారనే ఊహాగానాలకు తెరపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఖతార్‌లో ప్రసంగిస్తూ, భారతదేశంలో ఐఫోన్‌లను ఉత్పత్తి చేయకూడదని అన్నారు. దీని కోసం, అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లను భారతదేశంలో ఉత్పత్తి చేయకూడదని ఆయన ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు వార్నింగ్ ఇచ్చారు.

అమెరికాలో విక్రయించే ప్రతి నాల్గవ ఐఫోన్ భారతదేశంలో తయారు అవుతుండటం విశేషం. ఇవన్నీ ఉన్నప్పటికీ, ఆపిల్ భారతదేశంతో సహా దక్షిణాసియాలో తన పెట్టుబడిని కొనసాగించింది. భారతదేశంలో నిర్మించబోయే ఫాక్స్‌కాన్ కొత్త ఆపిల్ ఉత్పత్తి కేంద్రం 30 వేల మంది ఉద్యోగుల కోసం నిర్మిస్తోంది. ఇది భారతదేశ ఇటీవలి చరిత్రలో అతిపెద్ద ఫ్యాక్టరీ అవుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో, మరొక ఒప్పందం ప్రకారం, టాటా ఎలక్ట్రానిక్స్ కూడా భారతదేశంలో ఐఫోన్‌లను అసెంబుల్ చేస్తోంది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, భారతదేశంలో తయారయ్యే ఐఫోన్‌ల ఎగుమతి గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా వృద్ధి చెందింది. ధర పరంగా చూస్తే, ప్రస్తుతం భారతదేశంలో 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో 17 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లు ఎగుమతి అవుతున్నాయి. ఐఫోన్ కారణంగా, భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 38 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది భారతదేశ ఔషధ ఎగుమతుల కంటే చాలా ఎక్కువ. ఇప్పటివరకు, ఆసియా ఖండంలో ఆపిల్ ఉత్పత్తిలో అతిపెద్ద లైనప్ చైనాలో ఉండేది. కానీ అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న సుంకాల యుద్ధం కారణంగా, ఆపిల్ ఉత్పత్తి శ్రేణి భారతదేశానికి మారడం ప్రారంభించింది. దీని ఫలితంగా, భారతదేశంలో ఆపిల్ ఉత్పత్తిని ఆపడానికి బీజింగ్ నుండి వచ్చే ఇంజనీర్లను భారతదేశానికి వెళ్లకుండా చైనా నిషేధించింది. వాస్తవానికి, భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తి పెరిగితే, ఇక్కడ ఉన్న ఎలక్ట్రానిక్ భాగాలను తయారు చేసే ఇతర కర్మాగారాలు కూడా భారతదేశానికి మారవచ్చని చైనా భయపడుతోంది.



# ధనవంతులను చేసిన స్టాక్స్!

స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చిన అనేక స్టాక్‌లు ఉన్నాయి. దేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీదారులలో ఒకటైన TIL లిమిటెడ్, దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. దాని షేర్లు పెరుగుతూనే ఉన్నాయి. రికార్డులను బద్దలు కొట్టాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా ఉద్భవించాయి. రెండేళ్ల క్రితం రూ. 29 ట్రేడింగ్ ధర నుండి ఈ స్టాక్ 1,141% పెరిగి రూ.363.90 స్థాయికి చేరుకుంది. మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్-క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి. గత 1 నెలలో కంపెనీ స్టాక్ 82.97% వరకు రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 3 నెలల్లో 102.70% రాబడిని, 3 సంవత్సరాలలో 1096.06% రాబడిని ఇచ్చింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,529.21 కోట్లు. NSEలో ఈ స్టాక్ 2 సంవత్సరాలలో 1100% రాబడిని ఇచ్చింది. ఎవరైనా 2 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు ఆ మొత్తం రూ. 12,41,979 అయ్యేది.

# ఎంఎస్‌ఎంఈలకు మరింత చేయూత



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు.

ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.

# జాతీయం – అంతర్జాతీయం

# తగ్గిన జననాల రేటు

## జననాలకు తగ్గుదల రీప్లేస్‌మెంట్ రేటు 2.1కంటే ఇది చాలా



న్యూఢిల్లీ: 2025 నాటికి భారత జనాభా 1.46 బిలియన్లకు చేరుతుందని అంచనా. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా భారతదేశం కొనసాగుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నివేదిక వెల్లడించింది. అయితే భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తిరేటు ప్రామాణిక రేటు కంటే తక్కువగా ఉందని ఈ నివేదిక పేర్కొంది. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యుఎన్ఎఫ్ పిఏ) విడుదల చేసిన 2025 ప్రపంచ జనాభా స్థితి నివేదిక లో ద రియల్ ఫెర్టిలిటీ క్రైసిస్ వివరణలో సంతానోత్పత్తి తగ్గడం వల్ల కలిగే భయాందోళనలను విస్మరించి, పునరుత్పత్తి లక్ష్యాలు సాధించడంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చింది. జనాభా తగ్గడమో, అధిక జనాభాలో నిజమైన సంక్షోభం కాదని పేర్కొన్నారు. నిజమైన లోపం పునరుత్పత్తి యంత్రాంగం లో ఉంది. సెక్స్ పట్ల విముఖత, గర్భనిరోధకం విషయంలో స్పష్టమైన ఆలోచన లేకపోవడం, వివాహం, సంసారం ప్రారంభించడం పై గలస్వేచ్ఛ వ్యక్తిగతంగా తీసుకునే నిర్ణయాల విషయంలో వారి సామర్థ్యాలు పునరుత్పత్తి కి అవరోధంగా పరిణమిస్తున్నాయని నివేదిక పేర్కొంది. జనాభా పెరుగుదల రేటు, సంతానోత్పత్తి, ఆయుర్దాయం, ఎంతకాలం జీవిస్తామనే విషయంలో వచ్చిన కీలకమైన మార్పులను కూడా ఈ నివేదిక సూచిస్తున్నది. భారతదేశ మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రతిమహిళకు 1.9 జననాలకు తగ్గిందని, ఇది భర్తీ స్థాయి రేటు (రీప్లేస్ మెంట్ రేట్)కంటే తక్కువగా ఉందని నివేదిక వెల్లడించింది. అంటే సగటున భారతీయ మహిళలు ఒక తరం నుంచి, మరో తరానికి అందించే జనాభా సంఖ్యను తగ్గించడానికి మొగ్గు చూపుతున్నారు. అంటే అవసరమైన దానికంటే తక్కువ పిల్లలను కలిగి ఉన్నారని ఈ నివేదికలో అభిప్రాయపడ్డారు. భారతదేశంలో జననాల రేటు మందగించినప్పటికీ, దేశ యువజనాభా గణనీయంగా ఉంది. 0–14 మధ్య వయస్సు ఉన్నవారు 24 శాతం,10–19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు 17 శాతం 10–24 ఏళ్ల సంవత్సరాల మధ్య ఉన్న యువత 26 శాతం ఉన్నారు. దేశంలోని 68 శాతం జనాభా పనిచేసే వయస్సు అంటే 15–64 సంవత్సరాల మధ్య వయస్సు గలవారే. పూర్తి స్థాయిలో ఉపాధి, విధానపరమైన నిర్ణయాలద్వారా మద్దతు లభిస్తే లాభదాయకంగా జనాభాను అందించే సూచనలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం భారతదేశ జనాభా ప్రస్తుతం 1,463.90 మిలియన్లుగా ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం. దాదాపు 15 బిలియన్ల జనాభాతో కొనసాగి, %–% దాదాపు 40 సంవత్సరాల తర్వాత తగ్గుదల ప్రారంభమయ్యే ముందు ఈ సంఖ్య 17 బిలియన్లకు పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసినట్లు నివేదిక పేర్కొంది. 1960లో భారతదేశ జనాభా 43 కోట్ల 60 లక్షలు. అప్పట్లో సగటున స్త్రీకి దాదాపు ఆరుగురు పిల్లలు ఉన్నారు. అప్పటిలో నలుగురిలో ఒకరి కంటే తక్కువ మంది ఏదో ఒకరకమైన గర్భ నిరోధక పద్ధతులను అనుసరించేవారు.గత కొనని దశాబ్దాలలో మహిళలలో విద్య పెరిగింది. ఆరోగ్య సంరక్షణ, పునరుత్పత్తి విషయాలలో ఆలోచనా ధోరణి మారింది. దీంతో తన జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలలో మహిళల మాట చెల్లుబాటు పెరిగింది. ప్రస్తుతం భారతదేశంలో సగటు స్త్రీకి ఇప్పుడు ఇద్దరే పిల్లలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారతదేశంలో జనాభా వేగవంతంగా పెరగడానికి ప్రధాన కారణం మధ్య ఆదాయ సమూహాలు. దీంతో జనాభా రెట్టింపు సమయం 79 సంవత్సరాలుగా అంచనావేశారు. భారతదేశం సంతానోత్పత్తి రేటు తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించింది. 1970లో ఓ కుటుంబంలో దాదాపు ఐదుగురు పిల్లలు ఉంటే,ఇప్పుడు ఇద్దరుగా ఉన్నారు. మెరుగైన విద్య, పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణలో సాధించిన పురోభివృద్ధి ఇందుకు కారణమని ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ సంస్థ భారతీయ ప్రతినిధి అంద్రియా ఎం. వోజ్నర్ అన్నారు.




# ఆస్ట్రియా స్కూల్‌లో కాల్పులు 8 మంది మృతి..

ఆస్ట్రియాలోని గ్రాజ్ నగరంలో ఒక స్కూల్‌లో విద్యా ర్థి కాల్పులు జరపడం కలకలం రేపింది. ఓ విద్యార్థి జరిపిన కా ల్పులలో 8 మంది చనిపోయారు. తర్వాత కాల్పులు జరిపిన వి ద్యార్థి కూడా వాష్ రూమ్ లో ఆత్మహత్య చేసుకుని కన్పించాడని ఆస్ట్రియా మీడియా తెలిపింది. గ్రాజ్ నగరంలోని బోర్గ్ డ్రీ యర్ షుట్టెమ్ గాస్సే స్కూల్ లో ఈ ఘటన జరిగింది. కాల్పుల లో గా యపడిన టీచర్ తో సహా చాలామందిని ఆస్పత్రికి తరలించి చి కిత్స చేస్తున్నామని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే కహార్ తెలిపారు. ఇది అత్యంత దారుణమైన విషా దం అని ఆమె అభివర్ణించారు. ఉదయం 10గంటల ప్రాంతంలో పాఠశాలనుంచి కాల్పుల శబ్దాలురావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కాల్పులలో తీవ్రంగా గాయపడిన వారిలో విద్యార్థులు, టీచర్లు కూడా ఉన్నారని వార్తాసంస్థ పేర్కొంది. ఈ ఘటన జరగగానే, స్కూల్ నుంచి విద్యార్థులను పంపివేసి , ఆ ప్రాంతంలో భద్రత పెంచారు. బాధితులకు వైద్యసిబ్బంది చికిత్స అందిస్తున్నారు.

బంధువులు వారికి సహకరిస్తున్నారని స్థానికపోలీసు అధికారి తెలిపారు. కాల్పుల సమయంలో విద్యార్థులను రక్షించేందుకు టీచర్లు ప్రయత్నించి వారు గాయపడ్డారు. పదేళ్ల క్రితం, 2015 జూన్ 20న గ్రాజ్ నగరంలో కాల్పులు జరిగాయి. ఆ ఘటనలో ముగ్గురు చనిపోయారు. ఆ తర్వాత స్కూల్ లో కాల్పులు జరగడం ఇదే ప్రథమం.

# దేశంలో నిరుపేదలు ఎందరు?

## అంచనాలలో తేడాలతో గందరగోళం

న్యూఢిల్లీ : దేశంలో అత్యంత పేదరికంతో బాధపడుతున్న వారి సంఖ్య బాగా తగ్గిపోయిందని ప్రపంచబ్యాంక్ ఇటీవల అంచనా వేసిన విషయం తెలిసిందే. బ్యాంక్ అంచనా ప్రకారం దేశంలో 2011–12లో 34.4 కోట్ల మంది నిరుపేదలు ఉండగా 2022–23 నాటికి వారి సంఖ్య 7.5 కోట్లకు తగ్గింది. అంటే 11 సంవత్సరాల వ్యవధిలో 26.9 కోట్ల మంది అత్యంత దారిద్ర్య పరిస్థితి నుండి బయటపడ్డారన్న మాట. 2021లో తాజా పరచిన నిర్వచనం ప్రకారం రోజుకు మూడు డాలర్లు, అంతకంటే తక్కువ ఆదాయం కలిగిన వారిని అత్యంత నిరుపేదలుగా పరిగణిస్తారు. ఈ స్వల్ప ఆదాయంతో ఆహారం, తాగునీరు, ఆవాసం, ప్రాథమిక ఆరోగ్య రక్షణ వంటి మౌలిక అవసరాలు తీర్చుకోవడం కష్టమని ప్రపంచబ్యాంక్ చెబుతోంది. ఈ లెక్కన దేశ జనాభాలో 5.3 శాతం మంది అత్యంత నిరుపేదలేనని అర్థమవుతోంది.అయితే మన దేశంలో జనగణన చివరిసారిగా 2011లో జరిగింది. కాబట్టి ఇప్పుడు జనాభాలో నిరుపేదలు ఏ మేరకు ఉన్నారో చెప్పడం కష్టం. కానీ ఈ విషయంలో కొన్ని హేతుబద్ధమైన అంచనాలు ఉన్నాయి. ప్రపంచంలో 83.8 కోట్ల మంది నిరుపేదలు ఉన్నారని ఓ అంచనా. వీరిలో 7.7 కోట్ల మంది మన దేశంలోనే ఉన్నారని ప్రపంచబ్యాంక్ అంటోంది. అంటే ప్రపంచ నిరుపేదలలో 9 శాతం మంది మన దేశంలోనే ఉన్నారన్న మాట. ఇది ప్రపంచ సగటు కంటే ఎక్కువే. సంఖ్యాపరంగా చూస్తే నైజీరియా తర్వాత మన దేశంలోనే అత్యంత నిరుపేదలు ఉన్నారు. యూఎన్‌డీపీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కలిసి బహుమితీయ పేదరిక సూచీ (ఎంపీఐ)ని అభివృద్ధి చేశాయి. సూచీ రూపకల్పనలో ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలకు సంబంధించిన పది కొలమానాలను ఉపయోగించారు. వీటిలో శిశు మరణాలు, వంటకు ఉపయోగిస్తున్న ఇంధనం, పారిశుధ్యం, తాగునీరు వంటి ప్రత్యేక సూచికలు కూడా ఉన్నాయి. నీతి ఆయోగ్ వీటితో పాటు మరో రెండు సూచికలను%ొ%తల్లుల ఆరోగ్యం, బ్యాంక్ ఖాతా%ొ%కలిపి మొత్తం 12 సూచికలను ఉపయోగించి ఎంపీఐని లెక్కిస్తోంది. నీతి ఆయోగ్ పరిశోధన ప్రకారం 2013–14లో భారత ఎంపీఐ 29 శాతం ఉండగా 2022–23 నాటికి 11.3 శాతానికి తగ్గిపోయింది. ఓ విశ్లేషణ ప్రకారం సుమారు 24.8 కోట్ల మంది ప్రజలు ఎంపీఐ పేదరికం నుండి బయటపడ్డారు. పది కొలమానాలతో యూఎన్‌డీపీ రూపొందించిన ఎంపీఐ ప్రకారం 2019–21లో మన ఎంపీఐ పేదరిక రేటు 15 శాతంగా ఉంది. అంటే నీతి ఆయోగ్ చెప్పిన దాని కంటే నాలుగు శాతం ఎక్కువన్న మాట. యూఎన్‌డీపీ హెడ్‌కౌంట్ దామాషా ప్రకారం మన ప్రపంచ ర్యాంక్ 109 దేశాలలో 66గా ఉంది. అత్యంత నిరుపేదలపై ప్రపంచబ్యాంక్ విడుదల చేసిన తాజా డేటాలో ప్రపంచ ర్యాంక్ లేదు.

# టెర్రరిస్ట్‌లకు పాక్ మద్దతు కొనసాగిస్తే..



పాకిస్తాన్ టెర్రరిస్ట్ లకు మద్దతు కొనసాగిస్తే, భారతదేశం పాకిస్తాన్ ను మున్ముందు కూడా లక్ష్యంగా చేసుకుని తీరుతుందని భారత విధేశాంగమంత్రి ఎస్. జైశంకర్ సుస్పష్టం చేశారు. టెర్రరిస్ట్ లు ఎక్కడ ఉన్నారనే విషయంలో మాకు పట్టింపు లేదు. వారు పాకిస్తాన్ లో ఎంత లోపలికి పోతే.. మేము పాకిస్తాన్ లో అంత లోపలికీ పోవడం ఖాయం అని ఆయన అన్నారు. బెల్జియం, ఫ్రాన్స్ లలో వారం రోజుల పర్యటనలో ఉన్న విదేశాంగమంత్రి డాక్టర్ జైశంకర్ పోలిటికో తో మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వైమానిక దళం జెట్ లకు వాటిల్లిన నష్టంపై ప్రశ్నలకు సమాధానమిస్తూ, విదేశాంగమంత్రి తనకు సంబంధించినంత వరకూ, రాఫెల్ ఎంత ప్రభావంతంగా ఉందా, ఇతర వ్యవస్థలు ఎంత ప్రభావితంగా ఉన్నాయా అన్న అంశంతో సంబంధం లేదని, తనకు గల రుజువులు పాకిస్తాన్ లో ధ్వంసమైన వైమానిక స్థావరాలు, వ్యవస్థలు, దెబ్బతిన్న క్షేత్రాలే నని స్పష్టం చేశారు. జైశంకర్ లె ఫిగరోకు ఇచ్చి ఇంటర్ వ్యూలో టెర్రరిస్ట్ లు భారతదేశంపై దాడి చేస్తే, వారు పాకిస్తాన్ తో సహా ఎక్కడ ఉన్నా వారిని వేటాడతామని,

ఈ విషయంలో భారతదేశం స్పష్టమైన దృక్పథంతో ఉన్నదని, సీమాంతర ఉగ్రవాదం కొనసాగుతున్నంత కాలం, భారత్ ప్రతికారదాడులు తప్పబోవని, ప్రతీకారం తీర్చుకుంటూనే ఉంటామని జైశంకర్ వెల్లడించారు. ఆత్మరక్షణ కు అవసరమైన చర్యలు తీసుకుని తీరతాం. అతి ప్రజల పట్ల ప్రభుత్వానికి గల ప్రాథమిక విధి.. అని స్పష్టం చేశారు.

# జూన్ 17న పాలస్తీనా సంఘీభావ దినం



న్యూఢిల్లీ : జూన్ 17ను పాలస్తీనా జాతీయ సంఘీభావ దినంగా పాటించాలని ఐదు వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్)–లిబరేషన్, ఎఐఎఫ్‌బి, ఆర్‌ఎస్‌పిలు పిలుపిచ్చాయి. గాజాలో సుదీర్ఘకాలంగా ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణకాండను ఖండించాయి. తక్షణమే పాలస్తీనా విషయమై భారత్ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఐదు పార్టీల నేతలు %–% సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి, సీపీఐ(ఎంఎల్)–లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్, ఆర్‌ఎస్‌పీ ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్యలు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతను వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇప్పటికి 20 మాసాలకు పైగా ఇజ్రాయిల్ ఎలాంటి అడ్డూ అదుపు లేకుండా బాంబు దాడులకు, సైనిక దురాక్రమణలకు పాల్పడుతునే వుంది. ఈ దాడుల్లో 55వేలమందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో మెజారిటీ మహిళలు, చిన్నారులే. ఆస్పత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ ఉద్దేశ్యపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని నాశనం చేశారు. గాజా ప్రజలను కనివినీ ఎరుగని మానవతా విపత్తులోకి నెట్టివేశారు. ఇది జాతి నిర్మూలన కంటే తక్కువేమీ కాదు. గాజాలోకి ఆహారాన్ని ప్రవేశించనివ్వకుండా నిరాకరించడం అంతకంటే అమానవీయమైన అంశం. గాజాకు సమీపంలో అంతర్జాతీయ జలాల్లో ఫ్రీడమ్ ఫ్లోటిల్లాకు చెందిన మాడ్‌లీన్ ఓడపై ఇజ్రాయిల్ జరిపిన దాడిని కూడా వామపక్షాలు ఖండించాయి. అదుపులోకి తీసుకున్న అంతర్జాతీయ వలంటీర్లందరినీ తక్షణమే విడుదల చేయాలని, గాజాలోకి ఎలాంటి ఆటంకాలు లేకుండా మానవతా సాయం వెళ్ళేలా చూడాలని, అమానవీయమైన ఈ దిగ్బంధనానికి తక్షణమే స్వస్తి పలకాలంటూ డిమాండ్ చేయాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

# ఉధృతమైన వలసదారుల నిరసనలు




వలసదారుల నిరసనలు మరింత ఉధృతం అయిన తరుణంలో అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ లాస్ ఏంజెల్స్ లో అదనంగా దాదాపు 700 మంది మెరైన్ లను మోహరించాలని ఆదేశించారు. తన దూకుడు వలస విధానాలనకు నిరసన తెలుపుతున్న వారిపై గతంలో కంటే తీవ్రంగా విరుచుకు పడతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు.సోమవారం వరుసగా నాల్గో రోజున కూడా వలసదారుల నిరసనలు కొనసాగాయి.వలసదారులను నిర్బధించిన ఫెడరల్ డిటెన్షన్ సెంటర్ ఎదట వేలాది మంది ప్రదర్శనకారులు గుమికూడారు. నిరసన తెలిపారు. లాస్ ఏంజెల్స్ డౌన్ టౌన్ లోని విధుల్లో పెద్దఎత్తున గుమికూడిన ప్రజలను వెంటనే ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఆ తర్వాత మెరుపు లాఠీలను విసిరి, రబ్బర్ బులెట్లతో కాల్పులు జరిపారు. ఫెడరల్ డిటెన్షన్ సెంటర్ వెలుపల గుమికూడిన ప్రదర్శన కారులు అక్కడి నేషనల్ గార్డ్ లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నినాదాలు చేశారు.

పందులూ.. ఇళ్లకు పొండి.. షేమ్ షేమ్ షేమ్.. అని విమర్శించారు.ట్రంప్ ఆదేశించినట్లు మరిన్ని నేషనల్ గార్డ్ బలగాలను తరలించేవరకూ, ఫెడరల్ ప్రభుత్వం ఆస్తులను పరిరక్షించేందుకు, సిబ్బందిని కాపాడేందుకు మెరైన్ల బెటాలియన్ లను పంపుతామని ఆమెరికా ఆర్మీ తెలిపింది. ఫెడరల్ గవర్నమెంట్ ఆస్తులు, భవనాలకు ముప్పు పెరుగుతున్నందువల్ల, శాంతి భద్రతల పరిరక్షణకు దాదాపు 700 మంది యాక్టివ్ డ్యూటీ యూఎస్ మెరైన్ లను లాస్ ఏంజెల్స్ లో మోహరించినట్లు అమెరికా రక్షణమంత్రి పీటర్ హెగ్సేత్ తెలిపారు.కాగా, మెరైన్ లు నగరానికి వస్తారని తమకు అధికారికంగా ఏలాంటి నోటిఫికేషన్ రాలేదని లాస్ ఏంజెల్స్ పోలీసు చీఫ్ జిమ్ మెక్ డోన్నెల్ తెలిపారు. ట్రంప్ పై దావాకు సిద్ధమైన కాలిఫోర్నియా మరోవైపు కాలిఫోర్నియా స్టేట్ సోమవారం ట్రంప్ పాలనపై నేషనల్ గార్డ్, మెరైన్ల మోహరింపును నిరోధించాలని దావా వేసింది. ఇది ఫెడరల్ స్టేట్ సార్వభౌమత్వం ఉల్లంఘన గానే వాదించింది.ట్రంప్ మొదట 2వేల మంది సైనికులను మోహరించి, తర్వాత మరో 2 వేల నేషనల్ గార్డ్ దళాలను మోహరిస్తున్నట్లు కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ తెలిపారు.

# కర్ణాటకలో తాజాగా కుల గణన

బెంగళూరు: కర్ణాటకలో తాజాగా కులగణన సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ నాయకత్వం ఆదేశించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ బుధవారం తెలిపారు. కులగణన విషయంలో కొన్ని వర్గాలలో తమను విస్మరించారన్న భావన నెలకొన్న నేపథ్యంలో ఏ వర్గానికి అన్యాయం జరగకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, తనకు పార్టీ హైకమాండ్ సూచించినట్లు శివకుమార్ తెలిపారు. గతంలో నిర్వహించిన కులగణనపై పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు లేవనెత్తిన వివిధ అంశాలను ప్రస్తావించి ఈ సర్వేలో ఎవరూ విస్మరింపబడని విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రనాయకత్వం కోరింది. గతంలో జరిగిన కుల సర్వేలో తాము పాల్గొనలేకపోయామని భావిస్తున్న ప్రతి ఒక్కరికీ మేము కొత్త గా అవకాశం కల్పిస్తామని డికె శివకుమార్ తెలిపారు. కేబినెట్ సమావేశంలో వివరంగా చర్చించి, ప్రణాళికా బద్ధంగా నిర్వహించడం ద్వారా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు. 2015లో సిద్ధరామయ్య ప్రభుత్వంహయాంలో చివరిసరిగా రూపొందించిన విధానాల ప్రకారం నిర్వహించిన కులసర్వం వివాదానికి దారితీసింది. అనేక వర్గాలు ఈ సర్వే ఫలితాలతో విభేదించాయి.

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అధికారికంగా సమర్పించిన డేటా వొక్కలింగ, వీరశైవ –లింగాయత్ వర్గాలు, ఇతర వెనుకబడిన వర్గాల మధ్య విబేధాలను మరింత తీవ్రతరం చేసింది. సామాజికంగా, ఆర్థిక, విద్యా పరమైన వివరాల ఆధారంగా కులాలను పునర్విభజించాలని కూడా ఈ సర్వం సిఫారసు చేసింది. ప్రస్తుతం ఉన్న ఐదు వర్గాలకు బదులు ఆరింటిని సిఫార్సు చేస్తూ, అత్యంత వెనుకబడిన వర్గాలలో కులాలకు క్రిమిలేయర్ విధానం నుంచి మినహాయింపును తొలగించాలని నివేదికలో ప్రతిపాదించారు. సర్వే తీర్మానాలను కాంగ్రెస్ పార్టీలోనే పలు వర్గాలు వ్యతిరేకించాయి. ఒక్కలింగ, లింగాయత్ నాయకులు తమ వర్గాలకు ప్రాతినిధ్యం తగ్గిందని వాదించారు.

# చక్కని ఆరోగ్యం

## గట్ హెల్త్ బాగుండాలంటే..!

మన శరీరంలో దాదాపు 70 శాతం రోగనిరోధక శక్తికి పేగులే కేంద్రంగా ఉంటాయి. అందుకే పేగులు ఆరోగ్యంగా ఉండటం అంటే మన శరీరం మొత్తానికి ఆరోగ్యంగా ఉండటానికి బలమైన ఆధారం. పేగుల ఆరోగ్యం బాగుంటే మన శరీరానికి వ్యాధులను తట్టుకునే శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. మన శరీరంలోని జీర్ణవ్యవస్థలో రకరకాల సూక్ష్మజీవులు ఉంటాయి. వీటిలో బాక్టీరియా, ఫంగస్, వైరస్ లాంటి జీవులు ఉంటాయి. ఈ సూక్ష్మజీవుల సముదాయాన్ని గట్ మైక్రోబయోమ్ అని పిలుస్తారు. వీటి సమతుల్యత పేగు ఆరోగ్యానికి చాలా అవసరం. ఇది బలహీనపడితే జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు, మానసిక సమస్యలకూ దారితీస్తుంది. ఆరోగ్యంగా ఉన్న పేగు ప్రతిదాన్నీ సమర్థంగా జీర్ణిస్తుంది. శక్తివంతమైన పోషకాలను శరీరానికి అందించి మలాన్ని బయటకు పంపే పనిలో కీలకంగా పనిచేస్తుంది. అలాగే మన శరీరంలో హార్మోన్ల సమతుల్యతకు అవసరమైన సెరోటొనిన్ అనే నరాల రసాయనం కూడా పేగులే ఉత్పత్తి చేస్తాయి. అందుకే పేగులను రెండవ మెదడు అని కూడా అంటారు. పేగుల ఆరోగ్యం బాగాలేకపోతే గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు రావడానికి అవకాశం ఉంటుంది. ముందురోజు వండిన అన్నాన్ని నీటిలో నానబెట్టి రాత్రంతా ఉంచి మరునాడు తినడం. ఇలా చేయడం వల్ల ఆ అన్నంలో సహజంగా ప్రోబయోటిక్స్ ఏర్పడతాయి. ఈ ఆహారం పేగులోని మంచి బాక్టీరియాను పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తరచుగా తీసుకుంటే పేగు వ్యవస్థ బలపడుతుంది. మజ్జిగలో దాగిన ఆరోగ్య రహస్యాలు చాలా ఉంటాయి. పెరుగు నుంచి వెన్న తీసేసిన తర్వాత మిగిలేది మజ్జిగ. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే లాక్టోబాసిలస్ అనే బాక్టీరియా మన పేగులకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది శరీర వేడిని తగ్గిస్తుంది, శరీరాన్ని చల్లబరుస్తుంది. ఆరోరూట్ కంద.. ఇది పసుపు రంగులో ఉండే ఒక రకమైన కందమూలం. దీని ముద్దను కంజీలా తయారు చేసి తాగడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది తేలికగా జీర్ణమయ్యే పదార్థం కావడంతో పేగులు బలపడటానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి తేలికగా శక్తిని అందిస్తుంది. ఈ మూడు ఆహారాలను మన రోజువారీ జీవితంలో భాగం చేసుకుంటే పేగులలో ఉన్న చెడు బాక్టీరియా తగ్గి మంచి సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో పేగులు పూర్తిగా శుభ్రం అవుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.



దీర్ఘకాలికంగా చూస్తే ఇది శరీర ఆరోగ్యాన్ని మొత్తం మెరుగుపరిచే ప్రక్రియ అవుతుంది. ఈ చిన్న చిన్న మార్పులతో మన శరీరాన్ని, పేగులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



## ఆకుపచ్చ యాపిల్ తింటే..?

ఇవి ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, కొలన్ క్యాన్సర్స్‌ని దూరం చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ ఆపిల్స్‌లోని పీల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి లివర్, కొలన్ క్యాన్సర్ సెల్స్‌ని తగ్గిస్తాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గ్రీన్ యాపిల్ రసం ఉబ్బసం వచ్చే వారికి మంచి రెమిడీ. గ్రీన్ యాపిల్ జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. పేగు కదలికలను నియంత్రిస్తుంది, జీవక్రియను పెంచుతుంది. దీని చర్మంలో చాలా ఫైబర్ ఉంటుంది. పేగులు, జీర్ణవ్యవస్థ శుభ్రం చేస్తుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను పెంచుతుంది. జింక్ – రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఎముకలను ఇది ఆరోగ్యంగా బలపరుస్తుంది. చర్మ క్యాన్సర్‌ను నివారిస్తుంది, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును కూడా నియంత్రిస్తుంది.గ్రీన్ యాపిల్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్ఫ్లమేషన్ తగ్గించి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. గ్రీన్ యాపిల్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రీన్ యాపిల్స్ లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రీన్ ఆపిల్స్‌లో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, కొలన్ క్యాన్సర్స్‌ని దూరం చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ ఆపిల్స్‌లోని పీల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి లివర్, కొలన్ క్యాన్సర్ సెల్స్‌ని తగ్గిస్తాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గ్రీన్ యాపిల్ రసం ఉబ్బసం వచ్చే వారికి మంచి రెమిడీ.

## బొప్పాయి తిని గింజలు పారేస్తున్నారా..?



బొప్పాయి పండు ఆరోగ్యానికి ఎంతో మంచిదని మనందరికీ తెలుసు. అయితే చాలా మంది ఆ పండు తిన్న తర్వాత దాని విత్తనాలను పనికిరానివిగా భావించి పడేస్తూ ఉంటారు. కానీ ఆయుర్వేదం ప్రకారం.. ఈ విత్తనాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బొప్పాయి విత్తనాల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి సంబంధించిన అనేక సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. జీర్ణ సమస్యలకు మంచి పరిష్కారం.. బొప్పాయి విత్తనాలు జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తాయి. అధిక గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలపై ఇవి బాగా పనిచేస్తాయి. 1 లేదా 2 విత్తనాలను మెత్తగా నలిపి 1 గ్లాసు గోరువెచ్చని నీటిలో కలపాలి. భోజనం తర్వాత రోజుకు ఒకసారి తాగితే జీర్ణవ్యవస్థ బాగుపడుతుంది.మహిళలకు నెలసరి సమస్యల నివారణకు.. బొప్పాయి విత్తనాలు నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయని ఆయుర్వేదం చెబుతోంది. నెలసరి క్రమంగా రావడానికి ఇది తోడ్పడుతుంది. 1 టీస్పూన్ బొప్పాయి విత్తనాల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. నెలసరి రావడానికి 3 లేదా 4 రోజుల ముందు నుండి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. చర్మ ఆరోగ్యానికి సహజ పరిష్కారం.. ఈ విత్తనాలు చర్మానికి సహజ టోనర్ లా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మొటిమలు, మచ్చలు, రంగు మారిన చర్మం వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగించగలదు. 1 టీస్పూన్ విత్తనాల పొడిని తీసుకుని, అందులో 1 టీస్పూన్ తేనె లేదా పెరుగు కలిపి మిశ్రమం తయారు చేయాలి. ఈ ప్యాక్ ను ముఖంపై రాసి వారానికి కనీసం ఒకసారి వాడితే చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుంది. శ్వాస సంబంధిత సమస్యలకు ఉపశమనంగా.. బొప్పాయి విత్తనాలలో సహజ సలైన్ శక్తి ఉండటం వల్ల శ్వాస సంబంధిత ఇబ్బందులపై ఇది పని చేస్తుంది. ముఖ్యంగా ఆస్తమా, శ్వాసకోశ వాపు వంటి సమస్యలతో బాధపడే వారికి ఉపశమనం కలిగిస్తుంది. 1 టీస్పూన్ విత్తనాల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తాగాలి. దీని వల్ల శరీరంలోని మలిన శ్లేష్మం తొలగిపోతుంది. బొప్పాయి విత్తనాలను పడేయకుండా.. వాటిని సరిగ్గా వాడితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీర్ణ సమస్యల నుండి మొదలుకొని చర్మం, నెలసరి, శ్వాస సమస్యల వరకు సహజంగా మెరుగుపడటానికి ఈ విత్తనాలు సహాయపడతాయి. ఇకపై బొప్పాయి తిన్నప్పుడు విత్తనాలను పడేయకుండా ఇలా జాగ్రత్తగా వాడండి.

## పోషక ఖజానా పర్పుల్ క్యాబేజీ..



పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

ప్రతి సీజన్‌లో వచ్చే ప్రత్యేక కూరగాయలలో క్యాబేజీ ఒకటి. ఇది ఆరోగ్యానికి ఔషధ నిధిలా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, దాదాపు అందరూ ఆకుపచ్చ క్యాబేజీని ఎక్కువగా తింటూ ఉంటారు. కానీ, చాలా తక్కువ మందికి మాత్రమే ఊదా రంగు క్యాబేజీ, దాని ఉపయోగాల గురించి తెలిసి ఉంటుంది. కానీ, ఇందులో పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు ఐరన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు తగ్గడం నుండి ఆర్థరైటిస్, అల్సర్ల వరకు సమస్యలలో ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి క్యాబేజీ కంటే పర్పుల్ క్యాబేజీలో ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల శరీర బరువు తగ్గించడానికి ఇది తినడం మంచిది. ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, కె, ఎ, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కార్బోహైడ్రేట్, మెగ్నీషియం వంటివి పర్పుల్ క్యాబేజీలో ఉంటాయి. పోషకాలు నిండిన పర్పుల్ క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన విటమిన్లు ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను తగ్గిస్తుంది. పర్పుల్ క్యాబేజీలో ఉండే విటమిన్ సి, కె, కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది.

కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## గంజి నీళ్లు పారబోస్తున్నారా..?


గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్‌లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది. అన్నం వండిన తరువాత వచ్చే గంజితో అనేక లాభాలున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రైస్ వాటర్ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. అందానికి, జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గంజిలో అమైనో ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఈ రైస్ వాటర్‌ను జుట్టుకు అప్లై చేయడం వల్ల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. గంజి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు తల చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. గంజి నీళ్లు స్కాల్ప్‌పై ఉండే మలినాలను తొలగించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రైస్ వాటర్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు మెరుస్తుంది. నల్లని నిగారించే జుట్టు కోసం తరుచూ గంజిని అప్లై చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.బియ్యం నీళ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలపై దురద, డ్రై స్కాల్ప్ సమస్యలను తగ్గిస్తాయి. దీంట్లో విటమిన్లుంటాయి.

ఇవి జుట్టును మాయిశ్చరైజ్ చేస్తాయి. సిల్కీగా, ఆరోగ్యంగా తయారు చేస్తాయి. మాడు దురదతో పాటూ చుండ్రు కూడా తగ్గిస్తుంది. సీబమ్ ఉత్పత్తిని నియంత్రించి మాడు పొడిబారకుండా మరీ జిడ్డుగా కాకుండా చేస్తుంది. బియ్యం నీళ్లలో ఉండే స్టార్చ్ వల్ల పేల సమస్య కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. రైస్ వాటర్‌లో ఉండే ఇనాసిటోల్ జుట్టు రాలడాన్ని తగ్గించి కుదుళ్లను బలంగా తయారు చేస్తుంది. గంజి నీళ్లు జుట్టులో తేమ పోకుండా చూసుకుంటాయి. గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్‌లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.

## బ్రెస్ట్ క్యాన్సర్ ఎలా గుర్తించాలి..?

ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ప్రతి చిన్న లక్షణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. స్త్రీలలో అత్యంత సాధారణ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్. అనేక కారణాలు బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలేంటో మొదట్లోనే తెలుసుకుంటే.. వ్యాధి తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్.. ఇదో భయంకర మహమ్మారిగా మారి ప్రజల్ని వెంటాడుతోంది. ప్రస్తుతం చాలా మంది ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇది ఎప్పుడు ఏ రూపంలో ఎవరినీ ఎటాక్ చేస్తుందో తెలియకుండా భయపెడుతోంది. కానీ, క్యాన్సర్ అనేది ముందుగానే గుర్తించగలిగితే, సమర్థవంతమైన చికిత్స ద్వారా పూర్తిగా తగ్గించవచ్చు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ప్రతి చిన్న లక్షణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. స్త్రీలలో అత్యంత సాధారణ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ (స్తన్య గ్రంధి క్యాన్సర్). అనేక కారణాలు బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలేంటో మొదట్లోనే తెలుసుకుంటే.. వ్యాధి తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.కారణం లేకుండా అకస్మాత్తుగా బరువు తగ్గడం బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణం. రోజుల వ్యవధిలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ కేజీలు బరువు తగ్గిపోతే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. స్తనాలు గట్టిపడటం, ఎర్రగా మారడం లేదా అసాధారణ వేడిని అనుభూతి చెందడం బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. అలాగే, రొమ్ములలో గడ్డలు, చనుమొనలో మార్పులు, చనుమొన నుండి డిశ్చార్జ్ లేదా చర్మంపై ఎరుపు, దద్దుర్లు వంటివి రొమ్ము క్యాన్సర్ లక్షణాలు కావచ్చు అంటున్నారు. రొమ్ములపై నిరంతర దురద లేదా గాయం కనిపించడం బ్రెస్ట్ క్యాన్సర్ మరో లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. అలాగే, స్తన పరిమాణంలో మార్పులు రొమ్ము క్యాన్సర్ లక్షణం కావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా ఒక రొమ్ము పరిమాణం పెరగడం లేదా ఆకారంలోకి మారడం కూడా బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణంగా చెబుతున్నారు.





# సినిమా






## ‘కన్నప్ప’ ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్!

మంచు ఫ్యామిలీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కన్నప్ప చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్ అప్డేట్‌ను పంచుకున్నారు. కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చారిత్రక చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్రతారలు కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్‌తో రాబోతున్న చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను శుక్రవారం(జూన్ 13) రోజున విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది.



## సముద్ర అందాలను ఆస్వాదిస్తున్న జాక్వెలిన్ ఫెర్నాండేజ్



## డ్యూయల్ రోల్‌లో కార్తీ.. ‘సర్దార్ 2’ సమాప్తం!

‘సర్దార్’ సీక్వెల్ ‘సర్దార్ 2’ షూటింగ్ సమాప్తం అయింది. హీరో కార్తీ, దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో రూపొందిన స్పై యాక్షన్ డ్రామా ‘సర్దార్’. 2022 అక్టోబరులో విడుదలైన ఈ సినిమా సూపర్‌హిట్‌గా నిలిచింది. తాజాగా కార్తీ, పీఎస్ మిత్రన్ కాంబినేషన్‌లోనే ‘సర్దార్’ సినిమాకు సీక్వెల్‌గా ‘సర్దార్ 2’ రానుంది. ఈ సీక్వెల్ చిత్రీకరణ పూర్తయినట్లుగా మేకర్స్ వెల్లడించారు. కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన ఈ చిత్రంలో మాళవికా మోహనన్, ఆషికా రంగనాథ్, రజీషా విజయన్ హీరోయిన్లుగా నటించగా, ఎస్‌జే సూర్య పవర్‌ఫుల్ పాత్రలో నటించారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ సినిమాను నిర్మించారు. “పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఇతర వివరాలను వెల్లడిస్తాం” అని చిత్రయూనిట్ పేర్కొంది. ఇక ‘సర్దార్’ సినిమాలో తండ్రీకొడుకులుగా కార్తీ ద్విపాత్రాభినయం చేశారు. సీక్వెల్‌లోనూ ద్విపాత్రాభినయం చేసినట్లుగా తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: యువన్ శంకర్ రాజా.




## మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన కత్రినా కైఫ్



పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఆ కలని కొందరు సాకారం చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ (%వీవీూ=జ%) తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా కైఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ యాక్షన్‌కి టైమ్ ఫిక్స్.. షెడ్యూల్ ఎన్ని రోజులు అంటే..!

రాజకీయాల వలన కొన్నాళ్ల పాటు సినిమా షూటింగ్స్‌కి దూరంగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు తను కమిటైన ప్రాజెక్ట్‌లు పూర్తి చేసే పనిలో పడ్డారు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి ‘బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పవన్ ఆ తర్వాత వెండితెరపై కనిపించింది లేదు. జూలై 28, 2023లో పవన్ చివరి చిత్రం విడుదల అయ్యింది . అయితే ‘హరి హర వీరమల్లు’తో ఈ నెల 12న థియేటర్లలోకి వస్తారని పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కాని పలు కారణాల వలన ఈమూవీ మళ్లీ పోస్ట్ పోన్ అయింది. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా పూర్తి చేసినట్టు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నారు. పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత హరీష్, పవన్ కాంబోలో రూపొందుతున్న ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ ఇచ్చారు. ఇటీవల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న హరీశ్ శంకర్ జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో వస్తున్న అవైటెడ్ మాస్ మసాలా ఎంటర్టైనర్ “ఉస్తాద్ భగత్ సింగ్” చిత్రం చాలా కాలం గ్యాప్ తర్వాత ఫుల్ లెంగ్త్ షెడ్యూల్ షూటింగ్ కి సిద్ధం అయ్యింది. ఈరోజు (జూన్ 10) నుంచి హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో పునః ప్రారంభం అయ్యినట్టు సమాచారం. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ లేని సన్నివేశాలతో షూటింగ్ ప్రారంభించినట్టు తెలుస్తుండగా, జూన్ 12 లేదా 13వ తేదీన పవన్ సెట్స్ లో జాయిన్ అవుతారని టాక్. ఈ షెడ్యూల్ మొత్తం 30 రోజుల పాటు జరగనుంది. చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# నమో యాప్‌లో 15 ప్రశ్నలతో జన్-మాన్ సర్వే

**న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలు, 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు, సమిష్టి భాగస్వామ్యంతో భారతదేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సమిష్టి విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు, ప్రజల మనస్సులలోని సుపరిపాలనను పరీక్షించాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు.నమో యాప్‌లో 15 ప్రశ్నలతో కూడిన జన్-మాన్ సర్వే ప్రారంభించారు. వివిధ రంగాలకు సంబంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఉపయోగించి, మోదీ ప్రభుత్వం ప్రజల పరీక్షను ఎంత బాగా ఎదుర్కొనిందో తెలుసుకుంటారు. గత 11 సంవత్సరాలుగా జరిగిన సంక్షేమ, అభివృద్ధి పట్ల తన భావాలను, విశ్వాసాన్ని సోషల్ మీడియా చీ పై పోస్ట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, పరివర్తనపై స్పష్టమైన దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే సూత్రాలతో మార్గనిర్దేశం చేసిన ఎన్డీఏ ప్రభుత్వం వేగం, స్థాయి , సున్నితత్వంతో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత, సమగ్ర పురోగతిపై దృష్టి కేంద్రీకరించింది. నేడు, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, వర్తమాన పరిస్థితులు, డిజిటల్ ఆవిష్కరణ వంటి కీలక అంశాలపై ప్రపంచ స్వరంగా భారత్ మారింది. "సమిష్టి విజయం పట్ల గర్విస్తున్నాము. అదే సమయంలో, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశ, విశ్వాసం, కొత్త సంకల్పంతో మేము ముందుకు సాగుతున్నామని" ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రభుత్వ పనితీరుని ప్రజలు ఎలా చూస్తున్నారనే దానిపై జన్ మాన్ సర్వే చేపట్టారు. ప్రధానమంత్రి నమో యాప్‌లో ప్రారంభించిన జన్-మాన్ సర్వే గురించి సమాచారాన్ని పంచుకున్నారు. గత 11 సంవత్సరాలలో అనేక సానుకూల మార్పులు జరిగాయని, జీవన సౌలభ్యాన్ని ప్రోత్సహించామని రాశారు. ఈ సర్వేలో పాల్గొనాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సర్వేలో వివిధ రంగాలకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. ఉదాహరణకు, మొదటి ప్రశ్న ఉగ్రవాదంపై భారతదేశం కఠినమైన వైఖరికి సంబంధించినది.




### సర్వేలో అడిగిన ప్రశ్నలు

1. గత దశాబ్దంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం విధానం ఏమిటి?
2. ఒక పౌరుడిగా, జాతీయ భద్రతా సవాళ్లకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన వైఖరితో మీరు ఎంత సురక్షితంగా భావిస్తున్నారు?
3. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్వరం ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా వినబడుతుందని, గౌరవించబడుతుందని మీరు నమ్ముతున్నారా?
4. గత సంవత్సరంలో మీరు ఏ డిజిటల్ ఇండియా ఉత్పత్తి లేదా సేవను ఎక్కువగా ఉపయోగించారు?
5. మహిళలపై దృష్టి సారించిన ప్రశ్న ఏమిటంటే, మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన సంస్కరణగా మీరు ఏమి చూస్తున్నారు?
6. యువతను అనుసంధానించడానికి, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా లేదా విద్యలో సంస్కరణలు యువతకు అవకాశాలను ఎంతవరకు పెంచాయి?
7. వ్యాపారవేత్తలకు ప్రశ్న ఏమిటంటే: మేక్ ఇన్ ఇండియా తయారీ రంగంపై ఎలాంటి ప్రభావం చూపిందని మీరు అనుకుంటున్నారు?
8. జాతీయవాదం, సంస్కృతి ద్వారా ప్రేరణ పొందిన వ్యక్తులకు ప్రశ్న ఏమిటంటే, మీరు ఎలా గర్వంగా భావిస్తున్నారు?
9. ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలపై స్థానిక, జాతీయ ప్రజా ప్రతినిధుల ఉనికి లేదా జవాబుదారీతనం గురించి మీ అంచనా ఏమిటి?

ప్రస్తుతం ప్రతిపక్షాలు భారతదేశ దౌత్యం గురించి ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాబట్టి ఈ సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం జరిగింది. పురుషుల నుండి మహిళల వరకు వృద్ధుల వరకు, సుపరిపాలన నుండి వ్యాపారం వరకు ప్రతి వర్గం అభిప్రాయాలను సర్వేలో చేర్చారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో మౌలిక సదుపాయాలు, ప్రజల భాగస్వామ్యం అనే ఆలోచన గురించి కూడా కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. సర్వేలో పాల్గొన్న వారికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లు కూడా వెంటనే జారీ చేయడం జరుగుతుంది. తద్వారా సర్వేలో పాల్గొన్న వారి పూర్తి రికార్డు నిర్వహించడం జరుగుతుంది.సాధారణంగా, ఎన్నికల సమయంలో, ప్రభుత్వం లేదా పార్టీలు తమ ప్రజా ప్రతినిధుల అంతర్గత రిపోర్ట్ కార్డులను సిద్ధం చేస్తాయి. కానీ మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ ముఖ్యమైన దశలో, ప్రధాని మోదీ ప్రభుత్వంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేల రిపోర్ట్ కార్డును సిద్ధం చేయాలనుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల అంచనాలను అందుకుంటుంటే, స్థానిక ప్రతినిధుల పట్ల ప్రజల వైఖరి ఎలా ఉందో ప్రధాని మోదీ చూడాలనుకుంటున్నారు. అందుకే సర్వేలో దీని కోసం ఒక ప్రశ్నను చేర్చారు.

# సింగిల్ డిజిట్‌కు భారత్ పేదరికం

**న్యూఢిల్లీ :** భారత్, పాకిస్థాన్ మధ్య పేదరిక స్థాయిలలో గణనీయమైన వ్యత్యాసం ఉందని తాజాగా ప్రపంచ బ్యాంకు గ్లోబల్ పావర్టీ డేటా స్పష్టం చేసింది. వరల్డ్ బ్యాంకు డేటా రెండు దేశాల ఆర్థిక ప్రగతి, పాలన వ్యవస్థల ప్రభావం,సామాజిక సంక్షేమ విధానాల ఫలితాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో తీవ్రమైన పేదరిక రేటు2011లో 22.5%గా ఉండగా.. అది 2021 నాటికి 10%కి తగ్గింది.అంతేకాదు, 2024 నాటికి ఈ రేటు సింగిల్ డిజిట్‌కు తగ్గిపోవచ్చని అంచనాలు ఉన్నాయి. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ఆహార రాయితీలు వంటి సంక్షేమ పథకాలు ఈ పురోగతికి దోహదం చేశాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం, మహిళల ఆర్థిక భాగస్వామ్యం, డిజిటల్ లావాదేవీల విస్తరణ కూడా పేదరికం తగ్గుదలకు దోహదం చేశాయని తెలిపింది. జనాభాలో ఎంత శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువ నివసిస్తున్నారో నిర్ధారించడానికి ద్రవ్యోల్బణాన్ని దాని ప్రాథమిక సూచికలలో ఒకటిగా వరల్డ్ బ్యాంకుపరిగణనలోకి తీసుకుంది. తన ప్రపంచ ఆదాయ పరిమితిని ఓ వ్యక్తికి రోజుకు 2.15డాలర్లు నుంచి 3 డాలర్లకు సవరించింది. ప్రపంచ బ్యాంకు పేదరికం, భాగస్వామ్య శ్రేయస్సు నివేదిక ప్రకారం.. 2012- 2022 మధ్య, ప్రతి వ్యక్తి ఆదాయంలో పెరుగుదల సవరణ ఉన్నప్పటికీ, భారతదేశంలో తీవ్ర పేదరికం మొత్తం జనాభాలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గింది.భారత్‌లో 2022-23 నాటికి 75.24 మిలియన్ల మంది ప్రజలు తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారని, ఇది 2011-12లో 344.47 మిలియన్లతో పోల్చితే భారీ తగ్గుదల అని నివేదిక పేర్కొంది. కేవలం 11 ఏళ్లలో పాకిస్థాన్ మొత్తం జనాభా కంటే ఎక్కువ మంది భారతదేశంలో తీవ్ర పేదరికం నుంచి బయటపడటం విశేషం.విచారకరంగా పాకిస్థాన్ విషయానికొస్తే కథ దీనికి విరుద్ధంగా ఉంది. 2017- 2021 మధ్య 5 ఏళ్లలో తీవ్ర పేదరికం 4.9 శాతం



నుంచి 16.5 శాతానికి పెరిగింది. పాక్ గృహ ఆదాయం, వ్యయ సర్వే కారణంగా పరిస్థితి చాలా దారుణంగా ఉండొచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు.పాకిస్థాన్‌లో ఆర్థిక సంక్షోభం, పేదరికం మరింత తీవ్రమవుతుండటం గమనార్హం. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్‌లో పేదరిక రేటు 2018లో 34.2%గా ఉండగా.. 2023 నాటికి అది 39.4%కి పెరిగింది. గత ఐదేళ్లుగా పాక్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ద్రవ్యోల్బణం, ఐఎంఎఫ్ రుణాలపై ఆధారపడటం, ఆ దేశ కరెన్సీ విలువ పతనం, పాలనా అస్థిరత ప్రధాన కారణాలు. ముఖ్యంగా నిత్యావసర, ఇంధన ధరల పెరుగుదల, ఉద్యోగ అవకాశాల కొరత దాయాది దేశంలో పేదరికాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. ఆయుధ సామాగ్రి వ్యయాలు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు నిధుల వినియోగం, సామాజిక పథకాలకు తక్కువ కేటాయింపులు ఇవన్నీ పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయని నివేదిక తెలిపింది.వాస్తవంగా చూస్తే, వేగంగా పేదరికాన్ని తగ్గిస్తోన్న అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలుస్తోంది. మరోవైపు, పాకిస్థాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కోల్పోయి, అంతర్గత రాజకీయ అస్థిరత వల్ల సామాజిక రంగాల్లో వెనుకడుగు వేస్తోంది.ప్రస్తుతం పాక్ పేదరికం నుంచి బయటపడాలంటే రాజకీయ స్థిరత్వం,ప్రజాపాలనలో పారదర్శకత, వ్యవస్థాపిత సంక్షేమ విధానాలు, విద్య, ఆరోగ్య రంగాల్లో మరింత పెట్టుబడి అవసరమని ప్రపంచ బ్యాంకు నివేదిక స్పష్టం చేసింది.

# రాణా గుట్టు విప్పేస్తాడా...

**ముంబై :** 2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతు న్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ రాణా, ఒక కీలక వ్యక్తిగా అంతర్జాతీయ ఉగ్రవాద కేసులలో తన పేరును నమోదు చేసుకున్న వ్యక్తి. 2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడు తున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ హుస్సేన్ రాణా, ఒక కెనడియన్ వ్యాపారవేత్త, ముంబై దాడులకు సంబంధించిన ఆరోపణలలో ప్రధాన వ్యక్తిగా చర్చించబడుతున్నాడు. అతను డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో కలిసి లష్కర్?ఏ?తోయిబాకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాణా తన ఇమ్మిగ్రేషన్ సంస్థ ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు సహాయం అందించినట్లు అమెరికా అధికారులు భావిస్తున్నారు. 2008లో జరిగిన ముంబై ఉగ్రదాడులు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ దాడులలో రాణా ఒక ముఖ్యమైన మధ్యవర్తిగా పనిచేసినట్లు ఆధారాలు సూచిస్తున్నాయి. హెడ్లీతో కలిసి, రాణా దాడులకు సంబంధించిన ప్రణాళికలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను హెడ్లీకి ఆర్థిక మరియు లాజిస్టిక్ సహాయం అందించినట్లు నివేదికలు తెలిపాయి.రాణా 2009లో అమెరికాలో అరెస్టయ్యాడు. అతనిపై ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలు నమోదయ్యాయి. అతని విచారణ ప్రక్రియలో అనేక మలుపులు తిరిగాయి. రాణా విచారణలో సహకరిస్తే, అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌ల గురించి కీలక సమాచారం బయటకు రావచ్చు. లష్కర్?ఏ?తోయిబా, ఇతర ఉగ్రవాద సంస్థలతో అతని సంబంధాలు, మరియు వారి ఆర్థిక వనరుల గురించి సమాచారం అందించే అవకాశం ఉంది. . అయితే, రాణా సహకరిస్తాడా లేదా అనేది ఇంకా అనిశ్చితంగా ఉంది.తహవ్వుర్ రాణా కేసు అంతర్జాతీయ ఉగ్రవాద యుద్ధంలో ఒక కీలక అధ్యాయం. అతను బయటపెట్టగల సమాచారం ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఛేదించడంలో సహాయపడవచ్చు. రాణా కేసు పురోగతిని ప్రపంచవ్యాప్తంగా భద్రతా నిపుణులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ కేసు భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

## మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసింది

**డేహ్రాడూన్:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. 11 ఏళ్ల పాలనలో దేశ భద్రతను మరింత బలోపేతం చేశామని అన్నారు. డేహ్రాడూన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ "గత 11 ఏళ్లలో మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేసింది. దేశ భద్రత విషయంలో కేంద్రం వ్యవహార శైలి మారింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఇది స్పష్టమైంది. భారత చరిత్రలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న అతి పెద్ద చర్య. దీన్ని ప్రపంచమంతా చూసింది. " అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

## గవర్నర్‌ను ఆర్సీబీ విజయోత్సవాలకు ముఖ్యమంత్రే ఆహ్వానించారు: రాజ్‌భవన్

కాగా.. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" బాధ్యత ప్రకటించుకుంది.

## మళ్లీ కులగణన..



**బెంగళూరు:** కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని భావిస్తోంది. అధిష్టానం ఆదేశాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మంగళవారం సూచన ప్రాయంగా ప్రకటించారు. అయితే కుల గణన అంశంపై సమీక్ష జరిపేందుకు ఎల్లుండి (జూన్ 12న) కర్ణాటక కేబినెట్ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఇదిలా ఉంటే. . కర్ణాటకలో 2015లోనే అప్పటి ప్రభుత్వం కుల గణన జరిపింది. హెచ్ కాంతారాజ్ నేతృత్వంలో కర్ణాటక రాష్ట్ర బీసీ కమిషన్ ఈ సర్వేను నిర్వహించింది. ఆ సమయంలో కోటి 35 లక్షల ఇళ్లను సర్వే చేశారు. 51 ప్రమాణాల ఆధారంగా 5.98 కోట్ల మంది డాటాను సేకరించారు. అయితే.. రాజకీయపరమైన కారణాలు, ఇతర కారణాల దృష్ట్యా ఆ నివేదికను సీల్డ్ కవర్‌లోనే ఉంచారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో కేబినెట్ ముందుకు ఆ నివేదిక వచ్చింది. అప్పటి నుంచి దఫ దఫాలుగా కేబినెట్ భేటీ అవుతూ.. కర్ణాటక సోషియో ఎకనమిక్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేపై చర్చలు జరుపుతోంది. అయితే ఆ నివేదికలోని ఓబీసీ రిజర్వేషన్లను 51 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదేసమయంలో లింగాయత్, వక్కలింగ కులాలు ఈ నివేదికను తోసిపుచ్చుతున్నాయి. మరోవైపు .. మళ్లీ కుల గణన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఇటు రాజకీయ వర్గాలు, అటు మేధో వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ముఖ్యంగా టీచర్లను సర్వేలో భాగం చేయడం వల్ల అకడమిక్ ఇయర్‌కు విఘాతం కలిగే అవకాశం ఉందని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. జన గణనతో పాటే కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం మరోసారి కుల గణన జరపాలని అనుకుంటుండడం విశేషం. కేబినెట్ సబ్‌కమిటీ లేదంటే లెజిస్లేటివ్ కమిటీ ద్వారా కుల గణన సర్వేపై తుది నిర్ణయం తీసుకోవాలని కర్ణాటక ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే సంచలన లేఖ



ఢిల్లీ: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం లేఖ రాశారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీపై ప్రధానికి లేఖ రాశారు. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ నియామకం ఆలస్యమవుతుండటంపై లేఖలో ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తప్పనిసరి అని తెలిపారు మల్లికార్జున ఖర్గే. స్పీకర్ తర్వాత లోక్‌సభలో రెండో అత్యున్నత స్థానం డిప్యూటీ స్పీకర్‌దేనని మల్లికార్జున ఖర్గే గుర్తుచేశారు. ప్రతి కొత్త లోక్‌సభ రెండో లేక మూడో సెషన్‌లో డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోవడం సంప్రదాయమని ఉద్ఘాటించారు. మొదటి నుంచి పదహారో లోక్‌సభ వరకు అన్ని లోక్‌సభల్లో డిప్యూటీ స్పీకర్ ఉన్నారని వివరించారు. కానీ 17వ, 18వ లోక్‌సభల్లో ఆ పదవి ఖాళీగా ఉందని చెప్పుకొచ్చారు మల్లికార్జున ఖర్గే. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వడం సంప్రదాయమని చెప్పారు. ఈ స్థానం ఖాళీగా ఉండటం రాజ్యాంగ ఉల్లంఘన అని తెలిపారు. వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించాలంటూ ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే విజ్ఞప్తి చేశారు.

## ఎన్సీపీ ముక్కలవుతుందని అసలు ఊహించలేదు: శరద్ పవార్

**పుణె:** నేషనల్ కాంగ్రెస్ పార్టీ ముక్కలవుతుందని కలలోనైనా ఊహించలేదని ఆ పార్టీ సహవ్యవస్థాపకుడు, ప్రస్తుత ఎన్సీపీ (ఎస్పీ)అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. పార్టీ చీలిపోయినా సవాళ్లను ఎదుర్కొని కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లిన నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. ఎన్సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రారంభం నుంచి పార్టీ ఎన్నో సవాళ్లను, ఒడిదొడుకులను ఎదుర్కొందని చెప్పారు. అయినప్పటికీ నిరుత్సాహపడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. " పార్టీ ముక్కలవుతుందని అసలు ఊహించలేదు. కానీ, కొద్ది మంది వ్యక్తుల భావజాలాలు పార్టీని విడగొట్టాయి. దాని గురించి పెద్దగా మాట్లాడదలచుకోలేదు. పార్టీ సిద్ధాంతాలను నమ్మినవారే అందులో కొనసాగగలరు. రానున్న ఎన్నికల్లో సరికొత్త మలుపులు చూస్తారు. పార్టీలో ఎవరు చేరుతున్నారు? ఎవరు వెళ్లిపోతున్నారు? తదితర విషయాలేవీ పట్టించుకోవద్దు. మనమంతా కలిసికట్టుగా ప్రజలను ఏకం చేయగలిగితే ఎలాంటి సమస్యలు దరిచేరవు. ప్రజలకు సేవ చేయాలని చాలా మంది నాయకులు కృతనిశ్చయంతో ఉన్నారు. వాళ్లే పార్టీకి బలం, బలగం. అధికారం గురించి ఆలోచించొద్దు. మనమంతా కలిసి ఉంటే.. అది మనల్ని ఫాలో అవుతుంది" అని పవార్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.